జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 17 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# 20నే విశాఖకు మోదీ

- జూన్ 21వ తేదీన జరిగే యోగా వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు.
- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్లో పాల్గొనున్నారు.
- రాష్ట్ర సీఎం చంద్రబాబు కూడా ఈ ఈవెంట్ లో భాగమవుతారు.
- జూన్ 21 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు
- మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది

**విశాఖపట్టణం**

మోదీ విశాఖకు రానున్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ఆ రోజు విశాఖలోనే బస చేస్తారు. మరు నాడు ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీకి తిరుగు పయనమవుతారు ప్రధానమంత్రి మోదీ విశాఖలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా? జూన్ 21న యోగా కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఇందుకోసం జూన్ 20వ తేదీన విశాఖకు చేరుకోనున్నారు.జూన్ 20వ తేదీన భువనేశ్వర్ నుంచి విశాఖ చేరుకోనున్న ప్రధాని మోదీ? ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళ అతిథిగృహంలో బస చేయనున్నారు. మరునాడు ఉదయం 6.30 నుంచి 7.45 వరకు విశాఖలోని ఆర్కే బీచ్ లో జరిగే యోగా డేలో పాల్గొననున్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు కూడా ఈ ఈవెంట్ లో భాగమవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాని మోదీ తిరిగి ఢిల్లీకి వెళ్తారు. జూన్ 21 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్కే బీచ్ లో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు పాల్గొంటారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో - మిగతా3లో



## భయంతో చచ్చిపోతున్నాం

- భారతీయుల తరలింపునకు కేంద్రం ఆపరేషన్!
- ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో విదేశీయుల తరలింపునకు ఆ దేశ అధికారులు అనుమతి
- ఇరాన్‌లో సుమారు పదివేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది
- ఆపరేషన్ పేరుతో ఖరారు చేయాల్సి ఉన్నట్టు సమాచారం.



## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

- 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం
- 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ప్రధానం
- ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.



## రెండు విడతల్లో కుల-జనగణన

- ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల
- జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది.
- మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తి
- 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన
- పౌరులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ గణనను కూడా ఎంచుకోవచ్చు

# యోగా నిర్వహణలో కొత్త రికార్డ్

- పదేళ్ల తర్వాత ఏపీలో అతిపెద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నాం
- సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలి
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నాం
- ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం



**విశాఖపట్నం**

నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పదేళ్ల తర్వాత ఏపీలో అతిపెద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఈనెల 21న యోగా డే సందర్భంగా బీచ్ రోడ్‌లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి - మిగతా3లో



## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

- వెల్లడించిన ఆస్పత్రి వర్గాలు
- అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే
- ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడి


## మాపై నమ్మకంతో ఎన్డీయేను ప్రజలు మూడుసార్లు గెలిపించారు



- "2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి
- ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు
- గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు.
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం**

ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల - మిగతా3లో



## ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం

- సీఎం దేవేంద్ర ఫడణవీస్
- దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెళ్లి ఉంటారు
- తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది
- అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

## పోలీసులతో మమల్ని అణచలేరు

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు.
- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది
- కేవలం చంద్రబాబుకు అనుకూలంగా వార్తలు రావటం లేదు అని కొమ్మినేని శ్రీనివాసరావు పై లక్ష్యకట్టి అరెస్ట్ చేశారు
- రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కేవలం మైక్ ముందే హోం మంత్రి



**గుంటూరు**

వైఎస్సార్‌సీపీ శ్రేణులను పోలీసులతో అణచలేరని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు జైలు నుంచి విడుదలైన తర్వాత అంబటి రాంబాబు మాట్లాడారు. 'సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు గారు బెయిల్ పై విడుదల కావడం - మిగతా3లో

# రెండు విడతల్లో కుల-జనగణన

**ముంబై :** దేశంలో 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు జన గణన జరగనుంది. రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల చేసింది. దేశంలో రెండు విడతల్లో జనగణన జరగనుంది. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తికానుంది. 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన జరగనుంది. దీనికి సంబంధించింది కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 1948 జనాభా లెక్కల చట్టం (1948లో 37)లోని సెక్షన్ 3 ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ జనగణన చేపట్టాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో రెండు విడుతల్లో జన గణన జరగనుంది. 2026 అక్టోబర్ 1 నాటికి జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్ లో జన గణన ప్రక్రియ ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027 మార్చి 1 నాటికి జన గణన పూర్తి కానుంది. జనగణనతో పాటే కులగణన సైతం కేంద్రం నిర్వహించనుంది..జన గణన ఏవిధంగా జరపాలని అన్న దానిపై ఉన్నతాధికారులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సమీక్ష జరిపారు. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ కొనసాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు ఉండనుంది.. జన, కుల గణనలో డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంది.. సమాచారం సేకరణ, బదిలీ, స్టోరేజీని కోసం అత్యంత కట్టుదిట్టంగా భద్రతా చర్యలను తీసుకోనుంది హోంశాఖ..ప్రస్తుతం అధికారిక లెక్కల ప్రకారం.. భారత జనాభా 140 కోట్లు.. చైనా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఉంది. 2011 లో చివరిసారి జన గణన జరిగింది. కోవిడ్ కారణం వల్ల 2021 లో జరగాల్సిన జన గణన వాయిదా పడింది. స్వతంత్ర భారత చరిత్రలో కుల ఆధారిత జన గణన జరగడం ఇదే తొలిసారి. ఈసారి జరిగే జన గణన వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లలో మార్పులు, మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ నియోజవర్గాల పునర్విభజనకు ప్రామాణికంగా ఉండనుంది.ఇప్పటికే




తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టి రిజర్వేషన్లలో మార్పులు తీసుకువచ్చింది. మరి కేంద్రం చేసే జన కుల గణన దేశంలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుందో వేచి చూడాలి

**16వ జనగణన**

2027 మార్చి 1వ తేదీ నాటికి రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు.. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ సాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుంది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని హోంశాఖ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది. మొత్తంగా 16వది. స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన ఇది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో జరుగుతుంది. తొలి విడత ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి జరుగుతుంది. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో రెండో దశలో 2027, మార్చి 1 నుంచి జన గణనను చేపట్టనున్నారు. ఈసారి జనాభా లెక్కలతోపాటే కుల గణనను కూడా చేపట్టనున్నారు.దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. సాధారణంగా జనగణనను పదేళ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. అప్పుడు కూడా రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. ఆ ప్రకారంగా 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే నాటి కొవిడ్ కల్లోలపరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. దీంతో తాజాగా 16 ఏళ్ల తర్వాత మళ్లీ జనాభా గణనను కేంద్రం ఉపక్రమించింది. జనాభా లెక్కల సేకరణకు కేంద్రం 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఇక 2021లో జనగణన కోసం ప్రభుత్వం రూ.12,695.58 కోట్లను కేటాయించగా.. ఈసారి జనగణనకు రూ. 13 వేల కోట్ల వరకూ వ్యయం అయ్యే అవకాశం ఉండగా.. ప్రస్తుతానికి కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ. 574.80 కోట్ల నిధులను మాత్రమే కేటాయించింది.

## దయచేసి ఆపండి.. ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఎయిరిండియా బాధిత కుటుంబం విజ్ఞప్తి

**ఇంటర్‌నెట్ డెస్క్:** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఓ వైపు ప్రమాదంలో తమ వారు ప్రాణాలు కోల్పోయారనే షాక్ నుంచి ఇప్పటికీ వారి కుటుంబ సభ్యులు తేరుకోలేకపోతున్నారు. తమ వారి మృతదేహాల కోసం తిండీ నిద్రా లేకుండా ఘటనా స్థలంలో నాలుగు రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు మృతులకు సంబంధించిన ఫొటోలు, పలు వీడియోలను ఉపయోగించుకొని పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుండడంతో విసుగు చెందిన మృతుల కుటుంబసభ్యులు ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాజస్థాన్‌లోని బాంస్‌వాడకు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ భార్యాపిల్లలతో విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబానికి చెందిన ఫేక్, ఫొటోలను పలువురు నెటిజన్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని కోమి వ్యాస్ బంధువు కుల్దీప్ భట్ ఆరోపించారు. లైక్స్, వ్యూస్ కోసం ప్రమాద ఘటనకు సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. "మా కుటుంబానికి వచ్చిన కష్టంతో ఇప్పటికే మేమంతా మానసికంగా కుంగిపోయి ఉన్నాం. మాలాగే మరో 270కి



పైగా కుటుంబాలు తమ వారిని కోల్పోయి విచారంలో మునిగిపోయి ఉన్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా కొందరు ఇన్‌ఫ్లుయెన్సర్లు వారి లైక్‌లు, కామెంట్ల కోసం ప్రమాదానికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారు. కోమి కుటుంబం విమానం ఎక్కగానే దిగిన ఫొటో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆ ఫొటో నుంచి ఏఐ వీడియోలు చేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుమార్తె మిరియా (8)కు చెందినదని ఓ మృతదేహం ఫొటోను షేర్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆమెకు దహన సంస్కారాలు చేస్తున్నట్లు మరికొన్ని వీడియోలు కూడా పెడుతున్నారు. చిన్నారి శరీరం పూర్తిగా కాలి బూడిదయ్యిందని వదంతులు సృష్టిస్తున్నారు. కోమి పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు తెరిచి.. వారి ఫొటోలు దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పటివరకు వారి మృతదేహాలు కూడా దొరకకపోవడంతో శోకసంద్రంలో మునిగిపోయి ఉన్నాము. లైకుల కోసం తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేస్తూ.. మమ్మల్ని మరింత క్షోభకు గురిచేయకండి" అని విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోవడంతో మొత్తం 274 మంది మృతిచెందారు. రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ ఇటీవలే లండన్‌కు వెళ్లారు. తన కుటుంబాన్ని కూడా లండన్‌కు తీసుకెళ్లేందుకు ప్రమాదం జరగడానికి రెండు రోజుల క్రితమే ఇండియాకు తిరిగివచ్చారు. ఎన్నో ఆశలతో కుటుంబమంతా కలిసి లండన్‌కు బయలుదేరగా ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయారు.

### మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం..



**నికోసియా:** సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం. అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

## ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం



**పుణె:** మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఈ వంతెన ప్రమాదకరమని ఘటన జరగకముందే హెచ్చరించామని తెలిపారు. దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెళ్లి ఉంటారని అన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రమాద ఘటన జరగకముందే ఆ వంతెన ప్రమాదకరమని స్థానిక కలెక్టర్ ఇప్పటికే ప్రకటించారు. అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కానీ, దాని తీవ్రత గురించి తెలియక అధిక సంఖ్యలో వంతెన పైకి వెళ్లారు. తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది. అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయి" అని ఫడణవీస్ తెలిపారు. ఈ ప్రమాదం తర్వాత పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాగా.. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు అధిక సంఖ్యలో వచ్చారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

### 'భయంతో చచ్చిపోతున్నాం'



**ఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. బాంబు దాడుల కారణంగా భయాందోళన వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఇజ్రాయెల్‌లో ఉన్న వివిధ దేశాల ప్రజలు ఎప్పుడేం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులకు తరలించేందుకు ?కేంద్రం ఆపరేషన్ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో విదేశీయుల తరలింపునకు ఆ దేశ అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ చేపట్టనుంది. ఇరాన్‌లో సుమారు పదివేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆపరేషన్ పేరుతో ఖరారు చేయాల్సి ఉన్నట్టు సమాచారం. అయితే, ప్రస్తుతం గగనతలం మూసివేసినందున.. భూసరిహద్దుల మీదుగా విదేశీయులకు తీసుకెళ్లొచ్చని ఇరాన్ విదేశీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఇరాన్‌లో తమ పరిస్థితి దినదినగండంగా ఉందని భారతీయ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను స్వదేశానికి తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వైద్య విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ మాట్లాడుతూ..'శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నిద్రలో నుంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటినుంచి మాకు నిద్ర లేని రాత్రులే మిగిలాయి.

### విమానం మండుతుండగా నడుచుకుంటూ బయటకు.. మృత్యుంజయుడి మరో వీడియో



ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్ ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా (%ూఅఐ ×అఎఖు%) విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ బయటకు వచ్చానని అన్నారు. ఈ ప్రమాదంలో విమానంలో 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

### నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం..

**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడుతోంది. అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలోని గ్యాస్ట్రో విభాగంలో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ఈ నెల 9న సోనియా ఇదే ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొన్ని రోజుల క్రితం శిమ్లా పర్యటనలో ఉన్న ఆమెకు రక్తపోటు ఎక్కువకావడంతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

### భారీ పేలుడు.. ఐదుగురు మహిళలు మృతి, తొమ్మిది మందికి గాయాలు

ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో తొమ్మిది మంది మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరందరినీ హుటాహుటిన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ.. 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

# పోలీసులతో మమల్ని అణచలేరు

-మొదటిపేజీ తరువాయి

జరిగింది..సుప్రీంకోర్టులో జరిగిన వాదనలు అనంతరం ఆయనను విడుదల చేయాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశించింది.. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసుల పట్ల సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది. కేవలం చంద్రబాబుకు అనుకూలంగా వార్తలు రావటం లేదు అని కొమ్మినేని శ్రీనివాసరావు పై లక్ష్యకట్టి అరెస్ట్ చేశారు..చీమకి కూడా హాని చేయకుండా కలం కోసం పని చేస్తున్న జర్నలిస్ట్‌ను జైలులో పెట్టడం దుర్మార్గం. పోలీసుల అదుపులో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు పై అరమరావతి రాజధాని ప్రాంత ప్రజల ముసుగులో టీడీపీ గుండాలు దాడికి ప్రయత్నం చేశారు.. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కేవలం మైక్ ముందే హోం మంత్రి.. ఇకపై డిబేట్లు పెట్టే అవకాశం లేదు అంటూ హోం మంత్రి అనిత మాట్లాడడం సిగ్గుచేటు. చీకటి పడిన తరువాత కొమ్మినేని శ్రీనివాసరావును విడుదల చేయాలని చంద్రబాబు, లోకేష్ జైలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..పోలీసులతో మమల్ని అణచలేరు' అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

**అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు**

గుంటూరు: చంద్రబాబు బెదిరింపు రాజకీయాలకు ఇక భయపడేదని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ పర్యటనల విషయంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై హాట్ కామెంట్స్ చేశారాయన. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబటి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలను అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ నెల 18వ తేదీన రెంటపాళ్ల పర్యటనకు ఆటంకాలు కలిగిస్తోంది. జనాలను పంపి హింసకు ప్రేరేపించాలని చంద్రబాబు కుట్ర పన్నుతున్నారు. ఈ క్రమంలోనే.. అనుమతి పేరిట



విచిత్రమైన ఆంక్షలు పెడుతున్నారు. రెంటపాళ్లలో వైఎస్సార్‌సీపీ నేత నాగమల్లేశ్వరరావు పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. అతని కుటుంబ సభ్యుల పరామర్శకు జగన్ వెళ్తుంటే.. ప్రభుత్వం పిచ్చి చేష్టలకు దిగుతోంది. చనిపోయిన ఓ వ్యక్తి కుటుంబాన్ని పరార్శించడానికే జగన్ వెళ్తున్నారు. తమ కార్యకర్త చనిపోతే.. పార్టీ అధినేత పరామర్శించటం తప్పా?. మేమేమీ బహిరంగ సభలకు వెళ్లటం లేదు. కానీ పోలీసుల వ్యవహారశైలి చూస్తుంటే జగన్ అసలు బయటకు రావటానికి వీల్లేదన్నట్టుగా ఉంది.

**జగన్ గుంటూరు పర్యటనపై నారా లోకేష్ కుట్ర..**

పొదిలిలో కూడా రైతుల మీద అక్రమంగా కేసులు పెట్టి రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. బందోబస్తు ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత పోలీసులదే. అంతేకానీ జగన్‌ను పర్యటించొద్దని అనడం కరెక్టు కాదు. జగన్ పర్యటనలో హింస సృష్టించేందుకు చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. అధికారం ఉందని అతిగా ప్రవర్తించద్దని ఆ తండ్రీకొడుకులకు చెప్తున్నాం. జనాన్ని పెట్టి కోడిగుడ్లు, టమోటాలు వేయించాలనుకోవటం దారుణం. జనాన్ని అణచి వేయాలనుకుంటే కుదరదు. చంద్రబాబు హెచ్చరికలు ఏపాటివో మా చిన్నప్పటి నుండి చూస్తూనే ఉన్నాం. ఆయన రాజకీయాలను చూసి మేము భయపడేది లేదు" అని అంబటి అన్నారు.

# రోజాకు వార్నింగ్ బెల్స్.. ఇక షోకు ప్యాక్‌ప్

**తిరుపతి :** మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు.రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే



రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతుల సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారుకూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# తోతాపురి మామిడి పంచాయితీ

**తిరుపతి :** తోతాపురి ' మామిడి పండు.. 'ర' షేపులో ఆకర్షణీయం గా ఉండే ఈ రకం మామిడిని "కలెక్టర్ మామిడి " అని ఆంధ్రా ప్రాతంలో పిలుస్తారు. నార్త్‌లో బాగా ఫేమస్ అయిన ఈ పండు ఏపీలో రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరులో ఎక్కువగా సాగులో ఉంది. ఆంధ్రా ప్రాంతంలో దీన్ని పెద్దగా తినరు. అక్కడ ఎక్కువగా బంగినపల్లి, రసాలు, పంచదార కల్తీ, పండూరు రకాలకు డిమాండ్. అయితే "కలెక్టర్ కాయ' రకం మామిడిని మ్యాంగో పల్ప్ (గుజ్జు ) తయారు చేయడంలో ఎక్కువగా వాడతారు. ఎక్కువకాలం నిలువ ఉండడంతపాటు గుజ్జు ఎక్కువగా ఉండడంతో 'తోతాపురి "ని ప్రాసెస్ చేసి ఎక్స్పోర్ట్ చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు ఈ "తోతాపురి" మామిడి ఏకంగా మూడు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. ఆంధ్రా, కర్ణాటకతోపాటు తమిళనాడు మామిడి రైతులు, ప్రాసెసింగ్ వ్యాపారుల మధ్య ఇది వివాదం రేపింది. చివరకు ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి " తోతాపురి " మామిడి దిగుమతులను అధికారుల నిషేదించడంతో ఇది ప్రభుత్వాల స్థాయిలో వివాదం రేపే స్థాయికి చేరిపోయింది.ఏపీలోని కృష్ణా జిల్లాతో సమానంగా మామిడి సాగులో పోటీ పడేది చిత్తూరు జిల్లా. చిత్తూరు జిల్లాలో మామిడి గుజ్జు తీసి ఎగుమతి చేసే పరిశ్రమలు 47 ఉన్నాయి. వీటిలో చాలా వరకూ 2014-19 మధ్య కాలం లో తెరిచినవే. ఈ సీజన్‌లో వాటిలో 16 పరిశ్రమలను ఓపెన్ చేసి మామిడి గుజ్జు తయారుచేస్తున్నారు. దీనికోసం జిల్లా రైతుల నుంచి మామిడి పళ్ళను సేకరించడం మొదలు పెట్టారు. అయితే రైతులు కేజీ "తోతాపురి' మామిడి పళ్లకి కనీసం 12 రూపాయల మద్దతు ధర డిమాండ్ డిమాండ్ చేయడంతో ప్రభుత్వం వారికి పరిశ్రమలు 8 రూపాయలు ప్రభుత్వం తరపున 4 రూపాయలు కలిపి 12 రూపాయలు అందేలా నిర్ణయం తీసుకుంది. దీనిపై మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు అడ్డు చెప్పారు. ఓపెన్ మార్కెట్ లో "తోతా పురి " మామిడి రేటు కేజీ 5 రూపాయల కంటే ఎక్కువ లేదు. అలాంటప్పుడు తాము 8 రూపాయల చొప్పున ఎందుకు ఇవ్వాలనేది వారి అభ్యంతరం. పైపెచ్చు ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉండే "గుడిపాల " మండలం ద్వారా ఏపీలోకి పక్క రాష్ట్రాల రైతులు తమ మామిడిపండ్లను తక్కువ రేటుకే చిత్తూరులోని పరిశ్రమలకు తరలిస్తున్నారు. దీనికి చిత్తూరు జిల్లా మామిడి రైతులు అడ్డు



చెప్పడంతో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా లోని పరిశ్రమ లు వేరే రాష్ట్రాల నుంచి మామిడి కొనకుండా పరిశ్రమలను ఆదేశించారు. పైగా షిఫ్టింగ్ పద్దతిలో పరిశ్రమల వద్ద ఉద్యోగులకు డ్యూటీ లు వేసి మామిడి పళ్ళని అమ్మడానికి వచ్చే రైతుల ఆధార్ కార్డులు, పాస్ బుక్ జిరాక్స్ లు, ఈ క్రాప్ బుకింగ్ వివరాలు, రాయితీ నమోదు వివరాలు చెక్ చేస్తున్నారు. స్థానిక రైతుల మంచి కోసమే ఈ ఆంక్షలు తెచ్చినట్టు అధికారులు చెబుతున్నారు.అయితే ఈ పరిణామంపై పక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఈ నిర్ణయంపై మరోసారి ఆలోచించాలని ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఇతర జిల్లాల్లో లేని ఆంక్షలు ఒక్క చిత్తూరులోని ఎందుకు అని ఆయన లేఖలో అడిగారు. ఇక కర్ణాటక చీఫ్ సెక్రటరీ శాలిని రాజనీష్ కూడా ఏపీ చీఫ్ సెక్రటరీకి లేఖ రాస్తూ నిర్ణయం " చిరకాల సెంటిమెంట్" లను దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నట్టు తెలుస్తోంది. కోలార్ లోని మూడు గుజ్జు పరిశ్రమలు, తుముకూరు దగ్గర మరో పరిశ్రమ తెరవని కారణం వల్లనే వారు చిత్తూరు జిల్లాలోని గుజ్జు పరిశ్రమలకు తమ మామిడిపళ్ళను పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో అలా పక్క రాష్ట్రం నుంచి వచ్చే మామిడిపండ్లపై బ్యాన్ విధించడం తో అక్కడ వివాదం రాజుకుంది. ఏషియాలోనే అతిపెద్ద టమాట మార్కెట్ లు తమిళనాడులోని కోయంబేడు, చిత్తూరులోని మదనపల్లి, కర్ణాటకలోని కోలార్ లలో ఉన్నాయి. ఇప్పుడు ఇలా పక్క రాష్ట్రం నుంచి వచ్చే మామిడి పళ్ళపై చిత్తూరు జిల్లాలో బ్యాన్ విధిస్తే రేపు దీని ప్రభావం జిల్లాలోని టమాట రైతులపై పడే ప్రభావం ఉందని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. మరి ఈ వివాదం రానున్న రోజుల్లో మరెన్ని పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

## యోగా నిర్వహణలో కొత్త రికార్డ్

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు స్పష్టం చేశారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. యోగాకు అనువైన ప్రదేశం విశాఖపట్నం. యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్ కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగాకు కొంత సమయం కేటాయించాలి. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

**22 రికార్డులు నమోదు చేయబోతున్నాం..**

'యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు.సెంట్రల్ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నా%శీ%. యోగాని సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## సెర్ప్‌కు 25 ఏళ్లు.. సీఎం చంద్రబాబు ప్రశంసలు

**అమరావతి, జూన్ 16:** గ్రామాల ఆర్థిక అభివృద్ధి కోసం, గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం తీసుకొచ్చిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ను మహిళలు ఓ ఉద్యమంలా తీసుకెళ్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. తొలుత వెలుగు అనే ఓ కార్యక్రమాన్ని చేపట్టగా.. అది కాలక్రమేనా సెర్ప్‌గా రూపాంతరం చెందిందన్నారు. సెర్ప్‌ను తీసుకొచ్చి నేటికి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గ్రామీణ మహిళలకు, సెర్ప్ ఉద్యోగులకు సీఎం అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు.

**చంద్రబాబు ట్వీట్ ఇదే..**

'సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాను. గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (%ాజు-ూా%)గా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాలలో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ... నవసమాజ నిర్మాతలై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్తున్న గ్రామీణ మహిళలకు... వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు ఈ సందర్భంగా అభినందనలు' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## మాపై నమ్మకంతో ఎన్డీయేను ప్రజలు మూడుసార్లు గెలిపించారు

-మొదటిపేజీ తరువాయి

మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం" అని పురందేశ్వరి తెలిపారు.

## 20నే విశాఖకు మోడీ..

-మొదటిపేజీ తరువాయి

భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎనీణజీనిటప్త్రతీజీ.జీజూ.ఐనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలుఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## కుప్పడం పట్టుకు జాతీయ అవార్డు

**గుంటూరు :** బాపట్ల జిల్లాలోని చీరాలకు ప్రత్యేకమైన. "కుప్పడం పట్టు చీరల'కు జాతీయ అవార్డు లభించింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగనుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిఅందుకోనున్నారుసంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది.చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్ గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులర్ కి అంతగా లభించలేదు. దానికోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు చేసింది. దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆనందం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# ఇరాన్,ఇజ్రాయిల్ వార్..... ఏం జరుగుతోంది

ఇరాన్‌పై దాడులకు ఆ దేశ అణు కార్యక్రమాలే కారణమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్పారు. అవి తమ దేశ మనుగడకు ముప్పు అని తెలిపారు. కానీ దీని వెనుక ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చడమనే విస్తృత లక్ష్యం కూడా ఉన్నట్టుంది.ఈ దాడుల వల్ల ఉత్పన్నమయ్యే వరుస పరిణామాలు ప్రజలలో అశాంతిని రేకెత్తించి ఇరాన్ పాలకుల పతనానికి దారితీస్తాయని ఆయన ఆశిస్తున్నారు.ఇరాన్ ప్రజలు కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది, మీ గర్వించదగ్గ చరిత్రను తలుచుకొని, ఈ క్రూరమైన, కఠినమైన ప్రభుత్వం నుంచి స్వేచ్ఛ కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు.ఇరాన్ ఆర్థిక దుస్థితి,భావప్రకటన స్వేచ్ఛ కొరవడటం, మహిళలు, మైనారిటీ వర్గాల హక్కులను పరిమితం చేయడంపై చాలామంది ఇరాన్ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు.ఇజ్రాయెల్ దాడి ఇరాన్ నాయకత్వానికి నిజమైన ముప్పుగా పరిణమిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్, ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు మరణించారు. అయితే, ఇజ్రాయెల్ దాడులు ఇంకా ముగియలేదు.ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు, లక్ష్యాలపై దాడి చేసినట్లు రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది.ఇరుదేశాలు దాడులకు దిగడంతో , పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ క్షిపణి దాడుల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు "మరికొన్ని దాడులు చేస్తాం" అని హెచ్చరించారు.ఇరాన్‌లోని కొందరు నాయకులను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవచ్చు. ఈ దాడులు ఇరాన్ ప్రభుత్వాన్ని కదిలించి, ప్రజలు పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని ఇజ్రాయెల్ ఆశిస్తూ ఉండవచ్చు. నెతన్యాహు కోరుకుంటున్నది ఇదే.కానీ ఇదొక జూదం - చాలా పెద్దది. ఎందుకంటే, అటువంటిది జరుగుతుందని స్పష్టమైన సంకేతం లేదు. నిరసనలు ప్రారంభమైనప్పటికీ, ఇదంతా ఎక్కడికి వెళుతుందో తెలియదు.ఇరాన్‌లో సైన్యాన్ని, ఆర్థిక వ్యవస్థను నియంత్రించే వారి చేతుల్లోనే నిజమైన అధికారం ఉంది. ఇందులో ఎక్కువగా ఐఆర్‌జీసీకి చెందిన వారు, ఇతర ఎన్నిక కాని గ్రూపుల వారున్నారు. వారు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే, అది ఇప్పటికే వారి చేతుల్లో ఉంది. వారు మరింత దూకుడుగా స్పందించవచ్చు.ప్రస్తుత సంక్షోభానికి మరొక ఫలితం ఏమిటంటే, ఇరాన్ ప్రభుత్వం కూలిపోయి, దేశాన్ని గందరగోళంలో పడేయవచ్చు. ఇరాన్‌లో దాదాపు 9 కోట్ల జనాభా ఉంది, కాబట్టి ఇక్కడి విషయాలు మిడిల్ ఈస్ట్ అంతటా ప్రభావాన్ని చూపవచ్చు.ఇరాన్‌లో తిరుగుబాటు వచ్చి, కొత్త, స్నేహపూర్వక ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇజ్రాయెల్ ఆశిస్తున్నట్లు కనిపిస్తోంది.కానీ పెద్ద ప్రశ్న ఏమిటంటే - ఎవరు అధికారం చేపడతారు?.ఇటీవలి సంవత్సరాలలో ఇరాన్ ప్రతిపక్షాలు విడిపోయాయి.2022లో "స్త్రీ జీవితం, స్వేచ్ఛ" పేరుతో సాగిన ఉద్యమంలోని నిరసనలు ఇరాన్‌ను కుదిపేశాయి. దీంతో ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యతిరేక గ్రూపులను, వ్యతిరేక గళాలను ఏకం చేయడానికి కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రయత్నించారు.అయితే, వారి ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించాలి? ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏ విధమైన వ్యవస్థ ద్వారా భర్తీ చేయాలి? అనే దానిపై వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు.ఇరాన్ మాజీ క్రౌన్ ప్రిన్స్ రెజా పహ్లావి ఇందుకు ఒక ఉదాహరణ.1979 ఇస్లామిక్ విప్లవం సమయంలో ఆయన తండ్రి షాను అధికారం నుంచి తొలగించారు. రెజా పహ్లావి ప్రస్తుతం ఇరాన్ బయట నివసిస్తున్నారు. ఇతర దేశాల మద్దతు కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో రెజా ఇజ్రాయెల్‌ను కూడా సందర్శించారు .కొంతమంది ఇరానియన్లు రెజాకు మద్దతు ఇస్తున్నప్పటికీ, అది ఇరాన్ ప్రభుత్వంలో త్వరగా మార్పు తీసుకురావడానికి తగినంత బలంగా ఉందో లేదో స్పష్టంగా లేదు.ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు.బహిష్కరణకు గురై, ప్రవాసంలో ఉంటున్న ముజాహిదీన్-ఇ ఖల్క్ (ఎంఈకే) అనే ఒక ప్రతిపక్ష గ్రూపు కూడా ఉంది. వారు ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వాన్ని దించాలని కోరుకుంటున్నారు కానీ, రాచరిక పాలనను వ్యతిరేకిస్తున్నారు.ఎంఈకే ఒక వామపక్ష ముస్లిం గ్రూపుగా ప్రారంభమైంది, ఇరాన్ మాజీ రాజు (షా)ను తీవ్రంగా వ్యతిరేకించింది.1979 విప్లవం తర్వాత ఈ గ్రూపు ఇరాక్‌కు వెళ్లింది, 1980లలో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో సద్దాం హుస్సేన్ పక్షాన నిలిచింది. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఇరానియన్లు ఎంఈకే గ్రూపును వ్యతిరేకించారు.ఎంఈకే ఇప్పటికీ చురుకుగా ఉంది. అమెరికాలో ముఖ్యంగా డోనల్డ్ ట్రంప్‌కు దగ్గరగా ఉన్న కొందరితో స్నేహం ఉంది. ట్రంప్ మొదటి పదవీకాలంలో మైక్ పాంపియో, జాన్ బోల్టన్, రూడీ గియులియాని వంటి సీనియర్ యూఎస్ అధికారులు ఎంఈకే కార్యక్రమాలలో ప్రసంగించారు.అయితే, ఈ గ్రూపుకు ఇప్పుడు వైట్‌హౌస్‌లో తక్కువ ప్రభావం ఉన్నట్లు కనిపిస్తోంది.కొన్నిపార్టీలు లౌకిక ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటుండగా, మరికొన్ని పార్లమెంటరీ రాచరికానికి మద్దతు ఇస్తున్నాయి.ఇక, జూన్ 13 దాడులపై ఇప్పుడే ఓ అంచనాకు రాలేం. గత సంవత్సరం కూడా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పోరాటం జరిగింది. దాన్ని ప్రభుత్వాన్ని దించడానికి ఒక అవకాశంగా ఇరానియన్లు భావించినట్లు బలమైన సంకేతాలు కనిపించలేదు.ఇజ్రాయెల్‌లోని అనేక లక్ష్యాలను ఇరాన్ ఛేదించినప్పటికీ, దానికి అంత మంచి అవకాశాలు ఉన్నట్లు అనిపించడం లేదు.అమెరికాతో మళ్లీ చర్చలు ప్రారంభించి, ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నించడం ఇరాన్‌కు సురక్షితమైన మార్గం అని కొంతమంది భావిస్తున్నారు.కానీ, ఇరాన్ నాయకులకు ఇది ఇబ్బందికరం. ఎందుకంటే, ట్రంప్ డిమాండ్ మేరకు చర్చలకు వస్తే, వారు ఓటమిని అంగీకరించినట్లేనని అనుకుంటారు.ఇరాన్‌కు ఉన్న మరో ప్రత్యామ్నాయం ఏమిటంటే, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా దానిపై దాడి చేస్తూ ఉండటం. ప్రస్తుతం వారు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నది ఇదే అనిపిస్తోంది.ప్రతీకారం తీర్చుకుంటామని తమ మద్దతుదారులకు ఇరాన్ నాయకులు హామీ ఇచ్చారు. అలాగే కొనసాగిస్తే, ఇజ్రాయెల్ ప్రతిస్పందన దాడులకు దిగవచ్చు.ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ గతంలో కూడా బెదిరించింది. కానీ, అదంత సులభం కాదు, అలా చేస్తే అమెరికాను నేరుగా ఈ వివాదంలోకి లాగినట్లవుతుంది, ఈ పరిణామం తలెత్తకుండా ఇరాన్ నిజంగా నివారించాలనుకుంటోంది.ఈ ప్రత్యామ్నాలు ఏవీ సులభం కాదు, ఫలితాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడం కష్టం. పరిస్థితులు ఇప్పటికీ అనిశ్చితంగానే ఉన్నాయి. స్పష్టంగా కనిపించే వరకు పూర్తి ప్రభావం తెలియదు.

# వీరోచిత పోరాటంలో వీరమరణం పొందిన రోజు

బ్రిటీష్ పరిపాలనాకాలంలో వారి ఆకృత్యాలను అణిచివేసి, దేశాన్ని స్వాతంత్ర్యం దిశగా తీసుకెళ్లిన స్వాతంత్ర్య సమరయోధులతోపాటు వీరవనితలు ఎందరో వున్నారు. ఓవైపు విదేశీ పాలకులతో పోరాడుతూనే.. మరోవైపు ప్రజారంజకంగా పాలించిన మహారాణులు మన దేశంలో జన్మించారు. అలాంటి వారిలో ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి ఒకరు. దేశ చరిత్రలోనే తొలిసారిగా మహిళా సైన్యాన్ని తయారుచేసిన ఘటన ఆమెది. ఈమె జీవించింది కేవలం 23 సంవత్సరాలే అయినప్పటికీ.. ఆమె అందించిన స్ఫూర్తి నేటికీ యువతలో ఉత్తేజాన్ని నింపుతోంది. ఝాన్సీ లక్ష్మీబాయి' అసలు పేర మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరము నవంబరు నెల19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. డీ.బీ పరాస్నిస్ అనే చరిత్రకారుడు రాణీ నవంబర్ 19, 1835 వసంవత్సరంలో జన్మించినట్లు ఆమె జీవిత చరిత్రలో పేర్కొన్నాడు. కానీ దీనికి వేరే చారిత్రక ఆధారాలు లేకపోవడం వలన 1828 అన్ని చోట్లా ఆమోదింపబడుతున్నది. దీనికి ఆధారం 1854లో జాన్ లాంగ్ అనే ఆంగ్లేయుడు రాణిని కలవడానికి వెళ్ళినపుడు ఆమె తరుపు గుమస్తా ఆయనకు రాణీ 26 ఏళ్ళ స్త్రీ అని చెప్పడం జరిగింది. ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే మరియు భాగీరథీబాయి లు. వీళ్ళది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. ఆమె తల్లి చాలా తెలివైనది మరియు ఆధ్యాత్మిక దోరణి మెండుగా కలది. ఈమె పేరు మణికర్ణిక కాగా ఆమె ను ముద్దుగా మను అని పిలుచుకునేవారు. ఆమె తల్లి రాణి నాలుగేళ్ళ ప్రాయంలో ఉండగానే కన్ను మూసింది. దాంతో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది. బాల్యంలోనే గుర్రపు స్వారీ, కత్తిసాముల్లో ఆరితేరింది. ఈమెకు 13 ఏళ్ళ వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. ఆ పెళ్ళి తర్వాత ఈమె జీవితం పూర్తిగా మలుపు తిరిగింది. ఈమె 17వ ఏటలో వున్నప్పుడు 1851లో ఓ కుమారునికి జన్మనివ్వగా.. నాలుగు నెలల వయసులోనే ఆ బాలుడు మరణించాడు. దీంతో లక్ష్మీబాయి దంపతులు 'దామోదరరావు' అనే అబ్బాయిని దత్తత తీసుకున్నారు. ఆ దత్తతను ఆమోదించాల్సిందిగా బ్రిటీష్ వారికి వారు అర్జీ కూడా పెట్టుకున్నారు.




అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో 1953నవంబర్ 21 లో గంగాధరరావు మరణించాడు. దీంతో రాజ్యపాలన మొత్తం లక్ష్మీబాయి మీదే పడింది. ఆ తర్వాత లక్ష్మీబాయికి కష్టాలు మరిన్ని ఎక్కువయ్యాయి. ఆనాటి బ్రిటీష్ గవర్నర్ అయిన డల్హౌసి... లక్ష్మీబాయి భర్త గంగాధర మరణించడంతో దామోదరరావును దత్తత తీసుకోవడం చెల్లదని, రాజ్యాన్ని బ్రిటీష్ వారికి స్వాధీనం చేసి వెళ్లాలని ఆమెని ఆదేశించాడు. అందుకు ఆమె ఏమాత్రం ఒప్పుకోలేదు. దీంతో బ్రిటీష్ వారు తమదైన పన్నాగాలు పన్ని, ఝాన్సీ రాజ్యంపైకి సరిహద్దు రాజ్యపాలకులను రెచ్చగొట్టింది. ఈ విషయాన్ని పసిగట్టిన లక్ష్మీబాయి.. తన రాజ్య సంరక్షణ కోనం నడుం బిగించి పెద్దఎత్తున సైన్యాన్ని తయారుచేసింది. ఇందులో భాగంగానే మహిళలకు సైతం శిక్షణనిచ్చి వారిని సైన్యంలో చేర్చుకుంది. ఈ సమయంలోనే ఆమె భారత స్వాతంత్ర్యంపై చైతన్యం కల్పించింది. ఈ క్రమంలోనే ఆమె సిపాయి ఉద్యమంలో పాలుపంచుకుంటున్న నానాసాహెబ్, రావుసాహెబ్, తాంతియా తోపేలతో చేతులు కలిపింది. ఇంతలోనే బ్రిటీష్ సేనలు ఝాన్సీలో ప్రవేశించి ప్రజల్ని నానా ఇబ్బందులకు గురిచేయడం మొదలుపెట్టాయి.

ఝాన్సీకి స్వేచ్ఛ కలిగించి లక్ష్మిబాయి ని స్వతంత్రుపరురాలు చేయటానికి తిరుగుబాటు దార్ల నాయకుడైన తాత్యా తోపే ఆధ్వర్యములో 20,000 మంది సైన్యం పంపబడింది. అప్పుడు బ్రిటిష్ వాళ్ళ దగ్గర 1,540 సిపాయిలు మాత్రమే ఉన్నప్పటికీ.. వీళ్ళు చాలా శిక్షణ పొందినవాళ్ళు కావడంతో అనుభవం లేని తోపే సిపాయిలు పారిపోయారు. లక్ష్మిబాయి బలగాలు బలహీనమవడంతో మూడు రోజుల తరువాత బ్రిటిష్ వాళ్ళు నగర గోడలను చీల్చుకొని నగరాన్ని ఆక్రమించుకోగలిగాయి. ఆమె తన రక్షకులు చుట్టూ ఉండడంతో ఆ రాత్రి గోడ దూకి నగరం నుంచి పారిపోగలిగింది. బ్రిటిష్ సైన్యం క్రమంగా ఝాన్సీని ముట్టడించడం ప్రారంభించింది. రెండు వారాల పోరాటం తర్వాత ఆంగ్లేయులు నగరాన్ని చేజిక్కించుకోగలిగారు. కానీ రాణి మాత్రం మగ వేషంలో దత్తత తీసుకున్న చిన్న బిడ్డను వీపున తగిలించుకుని వారి కన్నుగప్పి పారిపోయింది. కల్పి అనే ప్రదేశానికి చేరుకుని తాంతియా తోపే అనే విప్లవ కారుణ్ణి కలుసుకోగలిగింది.

తాత్యా తోపే ఉండే తిరుగుబాటు దారులతో చేరింది. రాణి, తాత్యా తోపే గ్వాలియర్ కు వెళ్లి తమ తిరుగుబాటు బలగాలను ఒకటి చేసి గ్వాలియర్ మహారాజ సైన్యాన్ని ఓడించి తమ బలగాలతో వాళ్ళను పూర్తిగా నశించి పోయేలా చేసారు. తరువాత వాళ్ళు కపటోపాయముతో గ్వాలియర్ కోటను ఆక్రమించుకొన్నారు. కాని.. 1858 జూన్ 17వ తేదీన రెండో రోజు యుద్ధంలో రాణి మరణించింది. ఆమె బుల్లెట్ గాయాలు తగిలి మరణించిందని సమాచారం. ఇలా ఈ విధంగా రెండు వారాలపాటు విదేశీ సైన్యంతో వీరోచితంగా పోరాడి, వీరమరణం పొందింది.

# చిత్రపతి శివాజీ బొమ్మల సేన

బొమ్మలు నిర్భయ ప్రకాశికలు. తెగువకి, ఎదురీతకి, నిలదీతకి నిజదర్శనాలు. ఒంటి రేఖాచిత్రమైనా సరే... కోటి సిపాయిల బలగాన్ని మించిన శక్తివంతం. ఒక వ్యంగ్యచిత్రం లక్ష అక్షరాలలో పొదిగిన భావానికంటే కూడా మహా మిన్న. వందశాతం గురి తప్పని బాలిస్టిక్ క్షిపణితో సమానం. ఇవి అతి శయోక్తులు కావు. క్రూర నియంతలను, కర్కోటక చక్రవర్తులను వేలెత్తి చూపి వెక్కిరించిన కార్టూనిస్టులు, చిత్రకారుల జీవిత కథలు కోకొల్లలు. ఏ ప్రజా కళకైనా ఉండేది అంతటి పదునే. అందుకే పాలకులకు అవంటే అస్సలు గిట్టదు. పైకి వినిపించకపోవచ్చును గానీ బొమ్మలు మనతో సంభాషిస్తాయి. మనలోని ఖాళీలను ప్రేమతనంతో నింపుతాయి. శైశవ గీతాలకి కోరస్ ఇస్తాయి. మనసుకి గాయమైతే మందు పూస్తాయి. నిస్పృహ పుటని మూసేసి ఆశల మీటని సుతారంగా తడతాయి. ఈ ఊరడింపే కళా ప్రయోజనానికి సూచిక. ఈ వరుసలో ఇప్పుడు తలుచుకోవలసిన ముఖ్యులు తల్లావజుల శివాజీ. ఆయన సీనియర్ పాత్రికేయుడు, చిత్రకారుడు, రచయిత, కళా విమర్శకుడు. ఆయన రాతలో, గీతలో హాస్యమూ, సున్నితత్వమూ సమతూకంలో ఒదిగిపోతాయి. విషయం ఎంత గాఢమైనదైనా ఇట్టే జీర్ణమైపోవడం ఆయన చిత్రాల స్వభావం. ఒకానొక కాలంలో ఆర్టిస్ట్ రాజుతో కలిసి ఆయన సృష్టించిన 'లింగా ది గ్రేట్' కార్టూన్ కదంబం సూపర్ డూపర్ హిట్. అంతకంటే ముందే 'ఆ నీలి నగరిలో' పేరుతో శివాజీ ఒక నవలిక రాశారు. నగరానికి వచ్చిన ఒక బాలుడి జీవితంలో జరిగే సంఘటనలే ఇందులో కథాంశం. పిల్లల కోసమే శివాజీ ఎక్కువ ఆలోచిస్తారనడానికి ఇది మరొక దాఖలా. ప్రస్తుత ప్రస్తావనకి హేతువు కూడా ఇక్కడే ఉంది. గాజాలో గత కొన్ని నెలలుగా సాగుతున్న భీకర దాడుల్లో అసంఖ్యాకంగా పిల్లలు మరణించారు, మరణిస్తున్నారు. గాయపడ్డ చిన్నారుల సంఖ్య అంతకు అనేక రెట్లు అధికం. తప్పొప్పుల లెక్కలను అలా ఉంచితే, ఏ యుద్ధంలో అయినా అతిగా ఛిద్రమయ్యేది పిల్లలు, స్త్రీలు, వృద్ధుల జీవితాలే. గాజాలో ఇజ్రాయిల్ దళాల దాడుల్లో సాగుతున్న శిశువధ పట్ల ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయిల్ పౌరసమాజం కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న సందర్భాలున్నాయి. ఎక్కడికక్కడ కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు, చిత్రకారులు సహా వివిధ శ్రేణులవారు రకరకాల రూపాల్లో నిరసనలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తల్లావజుల శివాజీ డజను వరకు చిత్రాలు వేశారు. 'ఓ.. నౌ వెకేట్ గాజా లిటిల్ డియర్', 'ప్లాంట్ హోప్ ఏ గాజా', 'ఐ లవ్ వార్ ఎనీవేర్', 'లెట్ దేర్ బి హోప్.. గాజా', 'వెయిట్ యు విల్ హావ్ సమ్ మోర్.. గాజా' వంటి క్యాప్షన్స్‌తో శివాజీ వేసిన ఈ చిత్రాలు కార్టూన్ శైలిలో ఉన్నప్పటికీ, వ్యంగ్యం కంటే విషాదస్పర్శే మనసుని తాకుతుంది. జెరూసలెంలోని హిబ్రూ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డేవిడ్ షుల్మన్ ఇండియన్ స్టడీస్‌లో తులనాత్మక మత అధ్యయనం విభాగంలో ప్రొఫెసర్‌గా దీర్ఘకాలం పనిచేశారు. ఆయన కవి, చరిత్రకారుడు, ఇండాలజిస్ట్ కూడా.



దక్షిణ భారత మత చరిత్ర, భారత రాజకీయాలు, ద్రవిడ భాషాశాస్త్రం, కర్ణాటక సంగీతం వంటి అంశాలలోనూ ఆయన నిష్ణాతులు. తమిళ, తెలుగు, హిందీ, సంస్కృత భాషల్లో పట్టున్న విద్యాధికుడు, -పీస్ యాక్టివిస్ట్ కూడా. ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఆ దేశ పౌరసమాజంతో కలిసి అనేక నిరసన ప్రదర్శనలు నిర్వహించారాయన. శివాజీ సోదరులు తల్లావజుల పతంజలిశాస్త్రికి షుల్మన్‌తో స్నేహ సంబంధాలు ఉండటంతో శివాజీ వేసిన చిత్రాలను షుల్మన్‌కి పంపించారు పతంజలిశాస్త్రి. వాటిని చూసిన షుల్మన్ ఎంతో ఆసక్తి కనబరిచి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇజ్రాయిల్ పాలకుల వైఖరిని నిరసించే అక్కడి పౌరసమాజ ప్రముఖుడి ప్రశంసలందుకున్న చిత్రాలు ఈ శివాజీ బొమ్మలు. గాజాపై సాగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ నేడు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని లా మకాన్‌లో 'హైదరాబాద్ ఫర్ ద చిల్డ్రన్ ఆఫ్ గాజా' పేరుతో ఒక కార్యక్రమం జరుగుతున్నది. ఇందులో కవి గాయకులు, చిత్రకారులు, కళాకారులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొంటున్నారు. ఈ తరుణంలో శివాజీపై గౌరవంతో ఆయన చిత్రాలను పోస్టర్లుగా తీర్చి ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. యుద్ధ వ్యతిరేక చిత్రకారుడు, చిన్నారుల శ్రేయోభిలాషి శివాజీకి అభినందనలు.

# "తల్లికి వందనం పథకం" కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మరియు ఆప్కాస్ ఉద్యోగులకు వర్తింపజేయాలి

**కలెక్టర్ కు వినతి**
**ఎన్ని కల హామీ ని అమలు చేయాలనీ విజ్ఞప్తి**



**జూన్ 16,తిరుపతి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం పథకం" కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ మరియు ఆప్కాస్ ఉద్యోగులకు వర్తింపజేయాలి కోరుతూ తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది... ఇందులో అప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు జి. చిన్న బాబు సి. ఐ. టి. యు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, డి. వై. ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి కె. సుమన్ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి యప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం, రూ.25,000 కంటే తక్కువ జీతం పొందే ఉద్యోగులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని కూటమి నాయకత్వం ప్రకటించిన విషయం మాకు సంతోషాన్ని కలిగించింది. అయితే, ప్రస్తుతానికి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు "తల్లికి వందనం" పథకం వర్తించకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఇలాంటి ఉద్యోగులు తక్కువ జీతాలతో ప్రభుత్వ శాఖలలో నిబద్ధతతో సేవలందిస్తూ, తమ కుటుంబాలను పోషించడానికి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిల్లలు చదివిచే పరిస్థితి లో లేరు.. కాబట్టి ఈ పరిస్థితిలో " తల్లికి వందనం" పథకం ద్వారా లభించే ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఎంతో మద్దతుగా మారుతుంది. ఇది చిరుద్యోగ కుటుంబాలకు కృతజ్ఞతాభావాన్ని వ్యక్తపరచే ఓ మానవీయ చర్యగా నిలుస్తుంది. కావున, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ మరియు ఆప్కాస్ ఉద్యోగులకూ తక్షణమే "తల్లికి వందనం" పథకాన్ని వర్తింపజేయాల్సిందిగా కోరుతున్నాము.

# రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఏ వన్ సర్వీస్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలి

**సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు సూపరింటెండెంట్ కు వినతి.**



**జూన్ 16, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాయలసీమ జిల్లాలకే తల మాణికంగా ఉన్న రుయా ఆసుపత్రిలో గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతోనేడు సోమవారం ఉదయం రుయా సూపరింటెండెంట్ కు సిఐటియు ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే వేణుగోపాల్, ఏఐటీయూసీ మెడికల్ అండ్ హెల్త్ కార్యదర్శి పి మహేంద్ర ఇరువురు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఏ వన్ సర్వీసులో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని వీరికి తక్షణమే జీతాలు చెల్లించాలని అన్నారు. పెరిగిన ధరలతో ఇంటి అద్దెలు కట్టలేక, స్కూలు ఫీజులు కట్టలేక కార్మికుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇచ్చేదే చాలీచాలని జీవితమని ఆ జీతాలు కూడా సక్రమంగా సమయానికి ఇవ్వకపోతే కార్మికులు ఏమి తిని బ్రతకాలని ప్రశ్నించారు. ఇంటి దగ్గర నుంచి రుయా ఆస్పత్రికీ డ్యూటీ కి రావాలన్నా తిరిగి ఇంటికి చేరుకోవాలని ఆటో చార్జీలకు 50 నుంచి వంద రూపాయలు అవుతున్నదని ఆ డబ్బులు కూడా అప్పు చేసుకోవాల్సి వస్తున్నదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు చెల్లించడం, పీఎఫ్ డబ్బులు జమ చేయడు, ఈఎస్ఐ కి డబ్బులు జమ చేయడు ఏ వన్ సర్వీసు కాంట్రాక్టర్ కి సమయం అయిపోయిన తిరిగి మళ్లీ కాంట్రాక్టు కట్టబెడుతున్నారంటే ఇందులో ఏ మతలబుందనీ అన్నారు. అగ్రిమెంటులో 220 మంది దగ్గర పని చేయించాలని ఉంటే కేవలం 80 మంది దగ్గర మాత్రమే పని చేయిస్తు దోచుకుంటున్నాడని కార్మికులు తక్షణం వారికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పని భారాన్ని తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని తెలిపారు. స్పందించిన సూపరింటెండెంట్ రెండు రోజులలో పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించడం కోసం ప్రయత్నం చేస్తామని పిఎఫ్, ఈఎస్ఐ డబ్బుల సమస్యను కూడా త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆకర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి బుజ్జి కార్మికులు నిర్మల, ఉషారాణి, భాను, అనురాధమ్మ, రమణమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## షేక్ లిఖిత్ అలీ కి ఆర్థిక సాయం అందజేసిన వసుధ పౌండేషన్ చైర్మెన్.



**పోడూరు, జూన్ 16,ప్రజాజ్యోతి న్యూస్(కేకే ఆర్ వెంకట్** పాలకొల్లు పట్టణానికి చెందిన షేక్ లిఖిత్ ఆలీ(60) ఇటీవల గుండెకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. మందుల ఖర్చుల నిమిత్తం ఆయనకు ఆదివారం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు రూ.7వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంబంధిత చెక్కును వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు ఆయన నివాసంలో పేషెంట్ ఆలీ కు అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధ రాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వసుధ ఫౌండేషన్ అండగా నిలుస్తోందన్నారు. ముస్లిం నాయకులు ఎండి మహబూబ్ అలీ ఖాన్(జానీ) మాట్లాడుతూ గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న ఆలీ కి ఆర్థిక సాయం అందించడం పట్ల వసుధ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా పాలకొల్లు పట్టణంలో ముస్లింలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక ప్రోత్సాహం అందించడం పట్ల, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ముస్లింలకు కూడా ఆర్థికంగా సాయపడడం పట్ల వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి.



**పోడూరు, జూన్ 16,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పండిత విల్లూరు గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని సీపీఎం పార్టీ మండల నాయకులు పిల్లి ప్రసాద్, పండితవిల్లూరు శాఖ కార్యదర్శి కాటూరి యాకోబు డిమాండ్ చేశారు. పండిత విల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి వేంకటరెడ్డి అనుమతితో మూర్తి కి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, అధికారులు వచ్చినా అనేక సంత్సరాలు రాల నుంచి త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాపంచాయితీ వారు ఇచ్చే త్రాగునీరు మట్టి తో బురదలు గా ఉంటున్నాయని వాపోయారు.ఈ నీరు త్రాగడంతో చాలా మంది రోగాల బారినపడుతు న్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు.ప్రతి రోజు, రోజుకి రెండు టిన్నులు నీరు టిన్ను పది రూపాయలు పెట్టీ వాటర్ ప్లాంట్ లో కొనుకుంటు న్నారన్నారు.పరిశుభ్ర మైన త్రాగు నీరు పండితవిల్లూరు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కేతా వేంకటనరసింహ మూర్తి, మల్లు లకొండమ్మా, జక్కంశెట్టిసత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చందులూరు హైస్కూల్లో క్రీడల ప్రారంభం






**విజయనగరం జిల్లా, లక్కవరపుకోట మండలం, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఎల్ కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం సాయంత్రం ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ లాంఛనప్రియంగా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి బ్యాడ్మింటన్ ఆడి క్రీడలను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, మనో వికాసానికి ఉపయోగపడతాయని, ప్రశంసా పత్రాలు ఉన్నత చదువులకు, ఉన్నత ఉద్యోగులకు 3 క్రీడా కోట కింద ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం" కార్యక్రమంలో పాల్గొన్న:


**ఆముదాల తులసీదాస్.**



**జూన్ 16, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** "21వ "డివిజన్ పరిధిలో "తల్లికి వందనం" రాని వాళ్ళ కోసం ,గ్రామ సచివాలయంలో ప్రభుత్వం "గ్రీవెన్స్" లో పాల్గొని ఎలా "అప్లై" చేయాలో ఎలా చేస్తే "తల్లికి వందనం" "అమౌంటు" అందుతుందో వారికి వివరించడం వచ్చిన వారికి సలహాలు, సూచనలు చేసిన తిరుపతి శాలివాహన పార్లమెంట్ అధ్యక్షులు ఆముదాల తులసి దాస్. ఈ సందర్భంగా ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ ప్రభుత్వం "ప్రవేశపెట్టే "ప్రతి ఒక్క "పథకము"ను ప్రజలకు అందుబాటులో ఉండి, "ప్రభుత్వ పథకాలు" సక్రమంగా అందరికీ అంది, న్యాయం జరిగేలా చూడడం ప్రతి ఒక్క "తెలుగుదేశంపార్టీ" "కార్యకర్త" బాధ్యతలో భాగం అని అన్నారు.ఈ సందర్భంగా సోమవారం "తల్లికి వందన" కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో "21 డివిజన్ 'లోని "సచివాలయ "సిబ్బంది మరియు "తల్లికి వందనం" అందని "మహిళలు" పాల్గొనడం జరిగింది

## అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

**రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ ,రామచంద్ర నాయుడు**



**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం జిల్లబుడుకల గ్రామం నందు అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మరియు సబ్సిడీపై కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది కార్యక్రమంలో మన రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ అలియాస్ సుశీలమ్మ గారు, రామచంద్ర నాయుడు గారు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడమైనది. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామంలోని మహిళలు వినియోగించుకొని వారి యొక్క ఆదాయ మార్గాలని పెంచుకునేందుకు ఒక మంచి అవకాశం అని బుజ్జమ్మ గారు మహిళలకు సూచించడమైనది. 30 రోజుల ఉచిత కుట్టు శిక్షణతోపాటు వారికి 50 శాతం సబ్సిడీపై ఇస్తున్న ఈ కుట్టు మిషన్లను వినియోగించుకోవాలని సూచించడమైనది ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యు. రామాంజనేయులు మరియు తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లంపల్లె రంగడు గారు ఇన్ఫిన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ మహేష్ కుమార్ గారు, కౌలుట్ల, ఎమ్ బలరాముడు మరియు ప్రజలు మరియు నాయకులు పాల్గొనడమైనది.ం

## వయో వృద్దులకు భద్రత కల్పించాలి.

**పాలకొల్లు.**




**ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 16.** వయో వృద్ధుల పట్ల దూషణ,నిర్లక్ష్యం,శారీరక మానసిక, వేధింపులు ఆర్థిక దుర్వినియోగం అరికట్టాలని వయో వృద్దులకు భద్రత కల్పించాలని పాలకొల్లు సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వంగా నరసింహా రావు కోరారు. ఈ మేరకు సోమవారం సంఘం సభ్యులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్ళి తహసీల్దారు వై. దుర్గా కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. తమ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో మాఘం బాలకొండల రావు, అత్యం ఆదిశేషారావు, కొండ్రెడ్డి సూర్యనారాయణ, యర్రంశెట్టి వెంకటరత్నం, కారుమూరి దుర్గాప్రసాద్, డి.రామకృష్ణంరాజు, ఆచంట సుబ్బారావు , రాయి సూరిబాబు , పోకల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు


## ప్రత్తిపాడు మండల ఏవోగా బాధ్యతలు స్వీకరించిన ఏవో జోకా అమృత



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండల పరిధిలో ఉన్న రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని ఏవో జోకా అమృత అన్నారు.సోమవారం ప్రత్తిపాడు మండలం వ్యవసాయ శాఖాధికారిణిగా ఆమె బాధ్యతలు స్వీకరించారు .ఇప్పటివరకు ఇక్కడ వ్యవసాయ శాఖాధికారిగా పనిచేసిన గంగాధర్ బదిలీపై వెళ్లారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏవో జోకా అమృత స్థానిక వ్యవసాయ సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ సమన్వయంతో విధులు నిర్వహించి,రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.క్షేత్రస్థాయిలో రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఆమెను వ్యవసాయ సిబ్బంది పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నెలాఖరు లోపు ధాన్యం సొమ్ములు చెల్లింపు

## ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.






**పోడూరు జూన్ 16,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం.. అభివృద్ధి తో ముందుకు సాగుతున్నామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం పెనుమంచిలి, శేషమ్మ చెరువు గ్రామాల్లో పల్లె పల్లెకు.. మన పితాని కార్యక్రమంలో భాగంగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కూటమి రాకతో రాష్ట్రంలో రౌడీ పాలనకు స్వస్తి పలికి సంక్షేమ పాలన సాగిస్తున్నామన్నారు. ప్రజలకు జవాబు దారితనంగా పనిచేస్తూ ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చి గ్రామాల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్నా మని,ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నెలాఖరులోగా ధాన్యం సొమ్ములు చెల్లింపు ఈ ఏడాది పంట దిగుబడి అధికంగా ఉండడంతో కొంతమేర రైతులకు సొమ్ములు చెల్లింపులో జాప్యం జరిగిందని ఈ సమస్యను అధిగమించి నెలాఖరులోపు మిగిలిన రైతులకు సొమ్ములు చెల్లిస్తామని ఆయన అన్నారు. త్వరలో రైతులకు భరోసా కింద నిధులు విడుదల చేయడానికి ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వంలో నీటిపారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని పంట కాలువలలో చెత్తతూడు కూడా తొలగించలేదని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంట కాలువల ప్రక్షాళన కార్యక్రమం వేగవంతంగా జరుగుతుందని అన్నారు. అర్హత ఉంటే చాలు కుల మత భేదాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. వైసిపి నేతలు వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించడాన్ని ఎమ్మెల్యే పితాని ఎద్దేవా చేశారు. ఒకపక్క తల్లికి మరోపక్క చెల్లికి ఆస్తి పంపకాల్లో వెన్నుపోటు పొడిచి ప్రజల ముందుకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. తల్లికి వందనం ద్వారా ఆచంట మండలంలో 8 కోట్ల 44 లక్షలు తల్లుల ఖాతాల్లో జం చేసామని ఇంకా ఎవరైనా రాకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. తల్లికి వందనం ద్వారా మినహాయించిన రెండు వేల రూపాయలు ఆయా స్కూల్ డెవలప్మెంట్ కు జమ చేస్తున్నామన్నారు. ఆయా నిధులతో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆదాయం పెంచుకుంటూ భవిష్యత్తులో లోటు లేని బడ్జెట్ తీసుకొస్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గణేశుల శేషవేణి, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసు, సిద్ధాంతం డిసి చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, మార్టేరు డిసి చైర్మన్ జక్కంశెట్టి సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, మాజీ అధ్యక్షుడు కేతమీరయ్య, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాసు,బిజెపి మండల అధ్యక్షులు నేదునూరి శ్రీను బాబు,ఎంపీడీవో కృష్ణమోహన్ డిప్యూటీ తహసిల్దార్ సోమేశ్వరరావు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పితాని తల్లికి వందనం చెక్కును విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం కూటమి పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు.


# అంగన్వాడీలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

**సిపిఎం పార్టీ మండల కన్వీనర్ జి శ్రీరాములు**
**కష్టానికి ముందు ఫలితానికి వెనక అంగన్వాడీల ఆవేదన**



**ప్రజాజ్యోతి తుగ్గలి** అంగన్వాడీలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సోమవారం తుగ్గలి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొని కష్టానికి ముందు ఫలితానికి వెనుక అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం శ్రీరాములు, మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం అంగన్వాడీలకు న్యాయం చేకూరుస్తామని ప్రభుత్వాలు అధికారం చేపట్టిన వెంటనే వారిని విస్మరిస్తున్నారని 2014 కంటే ముందు ఉన్న చంద్రబాబు నాయుడు అంగన్వాడి వర్కర్ మరియు హెల్పర్లకు వేతనాలు పెంచుతామని అధికారం చేపట్టిన వెంటనే వాటిని బుట్ట దాఖలు చేశారన్నారు. అనంతరం వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ పథకాలు అందించకపోవడంతో ఎన్నికల్లో భాగంగా నేటి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఎన్నికల్లో భాగంగా తెలియజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ఏ ఒక్కటి అంగనవాడి ఆయాలకు కానీ టీచర్లకు కానీ వర్తించడం లేదని గత ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విధానాలనే నేటి కూటమి ప్రభుత్వం కూడా అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను అంగన్వాడిలకు వర్తింపజేసి ప్రభుత్వ పథకాలను వారికి అందించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం ఉచిత సిలిండర్ ఇలాంటి పథకాలు ఏ ఒక్కటి అంగన్వాడీలకు వర్తించకపోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంగన్వాడీలను విస్మరించిన ఏ ప్రభుత్వం నిలవలేదని నేటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని వర్తింపజేయాలని లేనిపక్షంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ రమాదేవి కి సిపిఎం,ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కుమారి ,జ్యోతి,తులసి, కస్తూరిబాయ్ ,అంగన్వాడి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చదువులు రవీంద్ర భారతివి వసూళ్లు మినర్వా స్కూల్ వి







**తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న స్కూల్ ప్రిన్సిపల్ నీలామా.**
**పట్టించుకోలేని అధికారులు..**

**విజయనగరం జిల్లా,శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** నేటి సమాజంలో విద్య తో వ్యాపారం చేస్తున్నారనేందుకు నిదర్శనం పట్టణంలోని రవీంద్ర భారతి . స్కూల్ ప్రభుత్వం దృష్టిలో రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యం దృష్టిలో మినర్వా విద్యాసంస్థ మండల కేంద్రంలో ఉన్నటువంటి రవీంద్ర భారతి పాఠశాలను ఈ సంవత్సరం మినర్వా విద్యాసంస్థల పేరుతో ఒప్పందం చేసుకొని పాఠశాల వ్యవహారాలు అన్నియు కూడా మినర్వా విద్యాసంస్థల పేరుతో నడుపుతూ ప్రభుత్వం దృష్ట్యా రవీంద్ర భారతి పాఠశాలగా చలామణిలో ఉంది. రవీంద్ర భారతి పాఠశాల ఉన్న సమయంలో విద్యార్థుల నుండి తక్కువ ఫీజులు వసూలు చేస్తూ విద్యను అందించేవారు. ఇప్పుడు మినర్వా స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ప్రతి ఏటా ఫీజుల రూపేనా, బుక్స్, యూనిఫామ్, షూస్ ఇలా ప్రతి ఒక్కటి నారాయణ స్కూల్ పేరుమీద విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ విషయమై పాఠశాల డి ఐ శివ ను ప్రశ్నించగా ప్రభుత్వం దృష్టిలో ఇది రవీంద్ర భారతి పాఠశాలని ప్రజల దృష్టిలో మినర్వా విద్యాసంస్థలు పాఠశాలగా వ్యవహారాలు నడిపిస్తున్నట్లు డి ఐ శివ తెలిపారు. ఈ విషయమై ఎంఈఓ నర్సింగ రావు ను ప్రశ్నించగా పాఠశాల రవీంద్ర భారతి స్కూల్ పేరు మీదే ఉందని మినర్వా విద్యాసంస్థలు పేరుతో వసూళ్లు చేసిన అధిక ఫీజులు, బుక్స్ వంటివి విక్రయించిన విద్యార్థులను మినర్వా స్కూల్ పేరుమీద బస్సులు నడిపిన, మినర్వా కార్పోరేట్ స్కూల్ ఫీజుల స్ట్రక్చర్న్ అమలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ అన్నారు.

## పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎం. సుదర్శన్ ను తుగ్గలికు బదిలీ



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల డిప్యూటీ తహసిల్దార్ గా ఎం .సుదర్శన్ బాధ్యతలు స్వీకరించారు. తుగ్గలి డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న నాగరాజు ను కోడుమూరుకు బదిలీ చేయడం జరిగింది. దీంతో పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎం. సుదర్శన్ ను తుగ్గలికు బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ,అందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## రాజుపాలెం పాఠశాలకు పలకలు వితరణ



**బద్వేల్ జూన్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు మండల పరిధిలోని రాజుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులకు రాజుపాలెం గ్రామానికి చెందిన కల్లూరి చంద్రావతి, కల్లూరు వెంకటరమణ లు పలకలు, బలపాలు, పెన్సిల్ లను అందజేశారు. సోమవారం సాయంత్రం రాజుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 55 మంది విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ కల్లూరు చంద్రావతి పలకలు, బలపాలు, పెన్సిల్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు, ఊరి బడిని అభివృద్ధి పరిచేందుకు గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. దాత చంద్రావతి మాట్లాడుతూ తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు ఉడతా భక్తిగా సాయం చేసేందుకే పిల్లలకు పలకలు పంపిణీ చేశానన్నారు. భవిష్యత్తులో కూడా రాజుపాలెం ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదన విజయకుమార్, బాల ఓబన్న, జి.ఆంథోనీ, పట్టెం వెంకటసుబ్బారెడ్డి, జె.బ్యూలా సుజాత, సరస్వతి, ఎల్.వెంకటరెడ్డి, బి.థామస్, ఎన్.శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ వైస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ యాకుబ్ అలీ.



**నందిగామ, జూన్ 16, (ప్రజాజ్యోతి)** నందిగామ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ షేక్ యాకుబ్ అలీ (కట్టప్ప) ను నందిగామ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ నందిగామ మున్సిపల్ కౌన్సిల్ వైస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ గా సోమవారం నియమించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాకూబ్ అలీ మాజీ శాసనసభ్యులు జగన్మోహనరావుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్ ని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి యాకోబుని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి...






**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము** : భరత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వేలు చెయ్యడం.అనంతరం సర్వేలలో గుర్తించిన సమస్యలను వినతిపత్రం ద్వారా డిఆర్ఓ గారికి తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జి.సూరిబాబు, కే.రాజు లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయని, దీనిలో భాగంగా బిపిఎం హైస్కూల్లో నీటి సదుపాయం సరిగ్గా అందకపోవడం, మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడం గ్రౌండ్ సదుపాయం సరిగ్గా లేకపోవడం ఇలాంటి సమస్యలు గుర్తించమని. అలాగే గాజులు రేగ గర్ల్స్ హైస్కూల్ కు సంబంధించి భవన నిర్మాణం గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం నిర్మాణ పనులను పూర్తి చేయకపోవడం. అలాగే కంటోన్మెంట్ హై స్కూల్లో త్రాగునీటి సదుపాయం సరిగ్గా లేకపోవడం, గ్రౌండ్ సదుపాయం లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల మీద ఎస్ఎఫ్ఐగా పలుసార్లు వినతుల ద్వారా, ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన ఇటువంటి స్పందన లేదని ఇలా పట్టించుకోకుండా ఉండటం ద్వారానే గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధిక మొత్తంలో తగ్గిపోవడం తదనంతరం పాఠశాలలో మూతపడడం వంటి దుర్ఘటన జరుగుతున్నయి కావున వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యలను గుర్తించి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గుణ ,శివ ,లోహిత్ తదితరులు పాల్గొన్నారు...

# అన్నమాచార్య కళామందిరంలో ఆకట్టుకున్న శతావధాని భరత్ శర్మ ప్రవచనం





**జూన్ 16 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సుందరకాండ సకల సౌభాగ్యదాయకమని, హనుమంతుని అనుగ్రహం చేత ఏదైనా సాధించే శక్తిని పొందగలమని ప్రవచనకర్త శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సుందరకాండ హనుమద్వైభవం గురించి శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ స్థానిక అన్నమాచార్య కళామందిరంలో ఆధ్యాత్మికప్రవచనం చేసారు. ఇందులో భాగంగా, రామాయణ మాహాత్మ్యం, రామాయణంలో సుందరకాండ విశిష్టత, హనుమంతుని చాకచక్యం, శ్రీరాముని కార్యంపై హనుమంతుని దీక్ష, సుందరకాండలోని అంతరార్థం, నేటి సమాజంలో ఇతిహాసాల అన్వయం మొదలైన విశేషాలను అవధాని భరత్ శర్మ తెలియజేసారు. నాటి మహర్షుల వ్మాయం మొత్తం వైజ్ఞానికమే అని, అది ప్రస్తుత సమాజంలో మానవుని జీవనానికి సుఖప్రదమైన మార్గాన్ని నిర్దేశిస్తుందని తెలియజేసారు. ప్రవచనం ప్రారంభంలో ప్రవచన కర్త భరత్ శర్మ ను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కళాకారులు టీచర్ తిరుమలయ్య, ప్రభాకర్ నాయుడు, సుబ్రమణ్యం రెడ్డి, సురేష్ స్వామి, తదితరులు శాలువాతో సన్మానించారు. కాగా ప్రవచన కర్త భరత్ శర్మ భారతీయ విద్యా భవన్ పూర్వ విద్యార్థి కావడంచేత ప్రవచనాన్ని వీక్షించడానికి, ఆ పాఠశాల డైరెక్టర్ డా ఎన్ సత్యనారాయణ రాజు హాజరయ్యారు.

# అంగన్వాడీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**నందిగామ, జూన్ 16 (ప్రజాజ్యోతి)** అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని ప్రాజెక్ట్ అధికారి అందించారు.ఈ సందర్భంగా , సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూఎన్నికల ముందు కూటమి పెద్దలు చిరుద్యోగులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని నేడు అధికారంలోకి రాగానే అంగన్వాడీలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులుగా అంగన్వాడీలను నమోదు చేసి తప్పుచేసారని, ఇప్పటికే పనిగంటల పెంచి విపరీతమైన పని ఒత్తిడిని పెంచారని గుర్తుచేశారు. అంగన్వాడీ ఆయమ్మకు మరియు మినీ వర్కర్లకు 7వేలు, టీచరుకు 11500/- చెల్లిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా చెప్పడానికి కూటమి ప్రభుత్వానికి సిగ్గనిపించడలేదాని ప్రశ్నించారు. అంగన్వాడి కుటుంబంలో పిల్లలకు తల్లికి వందనం వేయకపోవడమే కాకుండా ఇంట్లోని వృద్ధులకు వృధాప్య పెంక్షన్ ఆపేసారని, భర్త చనిపోయిన వారికి వితంతు పెంక్షన్ ఇవ్వడంలేదని, వికలాంగులైన కుటుంబసభ్యులకు వికలాంగ పెంక్షన్ కూడా నిలుపుదల చేసారని, ఇస్తున్న వేతనం కూడా అంగన్వాడీ సెంటర్లోని పిల్లలకు వండి పెట్టేందుకు, సెంటర్ అద్దెలకు పెట్టుబడి పెడుతూ పిల్లలతో పస్థులు ఉండాల్సి వస్తుందన్నారు. 2019లో మోడీ ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాల్లో కేంద్ర వాటాని పెంచుతానని వాగ్దానం చేసి ఆరేళ్లు పూర్తయినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని, ధరలు మాత్రం ఎవరెస్టు శిఖరంలా పెరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో వేతనాల పెంపుకోసం, సంక్షేమ పథకాలు అమలు కోసం పెద్ద ఎత్తున పోరాడడానికి అంగన్వాడీలందరూ సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నందిగామ కమిటీ నాయకురాలు కోల్లి సరళ, మహాలక్ష్మి, ఐలపోగు వెంకట్రావమ్మ, సుజాత, వేణు, లక్ష్మీ, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని రైతులందరూ ఈ కేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలి

**ఈ నెల 20/6/2025 వ తేదీ వరకు మాత్రమే...వ్యవసాయ అధికారికి కె రాంబాబు**




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 16** పోలవరం మండలంలోని రైతులందరూ 2025 - 26 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ అను పథకం ప్రారంభించడం జరిగినది. దీనికి సంబంధించిన రైతులు యొక్క జాబితాను కూడా పోర్టల్ నమోదు చేయడం జరిగినది.పోలవరం మండలానికి సంబంధించి 5161 రైతులు యొక్క జాబితాను మీ రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగినది. ఈ సంబంధిత రైతులు అందరూ కూడా మీ రైతు సేవా కేంద్రంలో ఉన్న గ్రామ సిబ్బందితో ఈకేవైసీ పూర్తి చేసిన తదుపరి మాత్రమే ఈ పథకానికి మీరు అర్హులు మరియు మీ యొక్క ఖాతాకి అన్నదాత సుఖీభవ సొమ్ములు జమ అవుతాయి. కావున మండలంలోని రైతులందరూ కూడా తక్షణమే మీ రైతు సేవ కేంద్రం దగ్గరకు వెళ్లి తంబ్ వేసి ఇకేవైసీ చేయించుకోవాల్సిందిగా రైతులందరినీ కోరుతున్నాను. గూటాల మరియు కొత్త పట్టిసీమ 1517 మంది రైతులు, పోలవరంలో 1174 మంది రైతులు, పట్టిసీమలో 646 మంది రైతులు, ప్రగడపల్లి 534 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవలసిన రైతులు ఉన్నారు. కావున రైతులందరూ కూడా తక్షణమే ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఈ నెల 20వ తారీకు వరకు ఆఖరు తేదీగా నిర్ణయించడం జరిగినది ఆయన తెలియజేశారు .

## విద్యార్థి భవిష్యత్తుకు విద్యార్థి మిత్ర

**సారవకోట మండల టిడిపి కత్తి'రి వెంకటరమణ**



**సారవకోట జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్** సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైన రోజు నుంచే రూ. 2,279 కోట్లు విలువ గల నాణ్యమైనవి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకముల, యూనిఫారం, షూ, బెల్టు ఇవ్వటం'లో భాగంగా స్థానిక శాసనసభలు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు నేడు సారవకోట మండలం గుమ్మపాడు ప్రాథమిక పాఠశాలలో 33 మంది విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో ఎటువంటి ప్రచార ఆర్భాటం లేకుండా యువ నాయకులు, రాత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు సంకల్పముతో 'విద్యామిత్ర" కిట్స్ పంపిణీ చేసిన జరిగిందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ హనుమంతు రేష్మా వెంకటరమణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

**మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు**






**కంచికచర్ల, జూన్ 16, (ప్రజాజ్యోతి)** పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆధారంగా నిలిచిన తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలయిన్నట్లు కంచికచర్ల యార్డ్ చైర్మన్, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపారు.తల్లికి వందనపథకంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ అవడం విద్యా వ్యవస్థలో వెలుగులు నింపిందని కోగంటి ఈ సందర్భంగా పేర్కొన్నారు. తల్లిని గౌరవించడం అనేది ఒక కుటుంబానికి మాత్రమే కాదు. సమాజానికి పునాదిఅనే భావనతో తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించి సమర్థవంతంగా అమలు చేశారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి చేస్తున్నదని తెలిపారు. కూటమి పాలనలో పేదలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కోగంటి తన అభినందనలు తెలిపారు.

## తల్లికి వందనం అమౌంట్ విడుదలైన సందర్భంగా చంద్రబాబు నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న విద్యార్థుల తల్లులు..



**పాతపట్నం జూన్ 16, ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 13 వేలు జమ చేసినందుకుగాను ఈరోజు పాతపట్నంలో గల పిల్లి వీధిలో విద్యార్థులు, తల్లులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేశారు. ఈ తల్లికి వందనం పథకం వలన మా ఇంట్లో ఉన్న ప్రతి పిల్లలను చదివించడానికి ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పైలా బాబ్జి, సైలాడ సతీష్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

# ఉన్నత విద్యను భ్రష్టు పట్టించిన కూటమి ప్రభుత్వం

**పేద విద్యార్థులపై భారం ...**
**ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం...**
**తల్లికి వందనం లోను వివక్ష పాతపట్నం సచివాలయం 2లో ఇన్ ఎలిజిబుల్ గా 340 కుటుంబాలు..**
**300 యూనిట్ల విద్యుత్ వినియోగం అంటూ వేటు ...**
**తీర 12 నెలల ఏవరేజ్ 300 యూనిట్లు కన్నా తక్కువ ఉన్నా ఇన్ఎలిజిబుల్ గా చూపిస్తోంది మేమైతే ఏమి చెయ్యలేము గ్రీవెన్స్ లో అప్లయ్ చెయ్యండి అంటున్న సచివాలయ సిబ్బంది..**



**పాతపట్నం జూన్ 16, ప్రజా జ్యోతి న్యూస్..** ఫీజు రీయింబర్స్మెంట్ అందకపోవడంతో, కళాశాలలు విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్నాయని, దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. పేదింటి బిడ్డల ఉన్నత చదువులకు కూటమి సర్కారు గండి కొడుతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వం (వైఎస్సార్సీపీ) అమలు చేసిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను నిలిపివేసింది. చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తోంది. దీనివల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని, వారి భవిష్యత్తు అంధకారంలో పడుతుందని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం సామాజిక న్యాయానికి, పేదల ఉన్నతికి దోహదపడేదని, దీనిని నిర్లక్ష్యం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం పేదల ఆశలపై నీళ్లు చల్లుతోందని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన 'జగనన్న విద్యా దీవెన', 'జగనన్న వసతి దీవెన' వంటి పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది, దీనివల్ల వేలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కొండలా పేరుకుపోవడంతో కళాశాలల మనుగడ, విద్యార్థుల భవిష్యత్తు పెను ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు చెల్లింపులు చేయకపోవడం యావత్ కళాశాలల ఉనికినే ప్రశ్నార్థకమైందన్నారు. విద్యార్థులకు హాస్టల్ మెయింటెనెన్స్ కింద అందించే మొత్తాన్ని కూడా నిలిపివేయడంతో పేదింటి బిడ్డలకు ఉన్నత విద్య భారంగా మారిందని అన్నారు. గతంలో వసతి దీవెన కింద ఈ మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వేసినప్పుడు కళాశాలల హాస్టల్లో విద్యార్థులు సకాలంలో చెల్లింపులు చేసేవారని, తద్వారా కళాశాలలు ఆర్థికంగా బలంగా ఉండేవని ఆమె గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ వ్యవస్థను తీవ్రంగా నాశనం చేయడంతో విద్యార్థులు హాయిగా కళాశాలలకు వెళ్లి చదువుకునే వాతావరణాన్ని దెబ్బతీసిందన్నారు. "పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్స్‌ను అమలు చేసిన చరిత్ర దేశంలో వైఎస్ జగన్ దక్కుతుంది". అంతకు ముందు వరకు ప్రభుత్వం నుంచి అరకొర చెల్లింపులు ఉండటంతో పేదింటి బిడ్డలు ఉన్నత చదువుల కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. కానీ, 2019 తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఐదేళ్లు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సాగిన చదువులు ఏడాదిగా కుదుపులకు గురవుతున్నాయన్నారు. విద్యార్థుల చదువులను బాధ్యతగా తీసుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రాజకీయ ధోరణితో అంధకారంలోకి నెడుతోందని ఆమె విమర్శించారు. లక్షలాది మంది పేదింటి విద్యార్థుల కుటుంబాల్లో ఆందోళన నెలకొందని, అప్పులు చేసి సర్టిఫికెట్లు, పరీక్షలకు హాల్ టికెట్లు తీసుకుంటున్న దుస్థితి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ పై అడపాదడపా మాట్లాడుతూ... సకాలంలో చెల్లింపులు చేసేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటోంది, కానీ, ఇప్పటికీ రూ. 4,200 కోట్ల వరకు బకాయిలు కనిపిస్తున్నాయన్నారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులు, కళాశాలల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దోచుకోలేని సంపద విద్య మాత్రమే.

**నందిగామ నియోజకవర్గంలో తల్లికి వందనం కింద 38,043 మంది తల్లులకు 15 వేల రూపాయలు చొప్పున 57 కోట్ల ఆరు లక్షల 45 వేల రూపాయలు అందజేశాం**
**ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**

**నందిగామ, జూన్ 16 (ప్రజాజ్యోతి)** వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను నానా ఇబ్బందులు పెట్టారు.వారితో విద్యను బోధించడం తప్ప మిగతా పనులన్నీ చేయించారు.నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ నందు బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్ నందు సోమవారం తల్లి వందనం క్రింద తల్లుల ఖాతాలకు నగదు జమ అయినందున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన తల్లిదండ్రులను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, కూటమి నేతలు మరియు నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులతో కలసి శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్ర సిఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్య శాఖ మంత్రి లోకేష్ చిత్రపటాలకు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాలాభిషేకం చేశారు. అనంతరంఆమె మాట్లాడుతూ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించి విద్యారంగంలో నూతనశకానికి నాంది పలుకుతున్న లోకేష్ ఈ రాష్ట్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని కొనియాడారు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎముకలు కొరికే చలిలో సైతం విదేశీ పెట్టుబడులకు చంద్రబాబు యువకునిలా పరుగులు పెట్టటం మనమందరం చూసాం.రాష్ట్రంలో యువత పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోకుండా వారికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకురావటం పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా పనిచేస్తున్న చంద్రబాబు లోకేష్ పనులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు ఆమె తెలిపారు.గత ముఖ్యమంత్రి మీకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి ఆ తరువాత మాట మార్చి తల్లులు ఎంతమంది పిల్లలను చదివించిన నేను మాత్రం ఒక్కరికే అమ్మ ఒడి ఇస్తాను మీ ఇష్టం అని ఇచ్చిన హామీని గాలికి వదిలేసాడని. ఆరోపించారు. తల్లికి వందనం క్రింద తల్లుల ఖాతాలకు జమ కాబడిన నగదును దుర్వినియోగం చేయకుండా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్ ప్రణాళికను రూపొందించే విధంగా దృష్టి పెట్టాలని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు నేటి పరిస్థితులకు అనుగుణంగా భవిష్యత్తు రోజులలో వారి జీవనశైలికి బంగారు బాటలు వేసుకుని ప్రతి ఒక్కరూ నలుగురికి ఆదర్శప్రాయంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఆమె ఆశీస్సులు తెలియజేశారు.కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, అధికారులు మరియు కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.







# కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలు ఏదీ'





**16-06-2025 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** వెల్దుర్తి మండలం అని ప్రశ్నిస్తే నాలుక మడత పెడతామన్న సీఎం చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు అన్నారు. వెల్దుర్తి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు గారి ఏడాది పాలన అంతా మోసాలు, అరాచకాలే కనిపిస్తున్నాయన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నిద్ర లేకుండా చేస్తామన్నారు.తల్లికి వందనమని అందరికి ఇస్తామని చెప్పి కోతలు విధించారన్నారు.జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం అంటూ చంద్రబాబు ఏడాది పాలనలో అరాచకాలు, మోసాలను వివరిస్తూ ప్రచురించిన బుక్ లెట్ ను పార్టీ కార్యాలయంలో వెల్దుర్తి ,క్రిష్ణగిరి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బుక్ లెట్ ని ఆవిష్కరించారు తల్లికి వందనంపై వివరిస్తూ రాష్ట్రంలో 87 లక్షల మంది తల్లులు ఉంటే 54 లక్షల మందికి మాత్రమే ఈ పథకం ఇచ్చారని, రాష్ట్రంలో 30 లక్షల తల్లులను వంచన చేశారన్నారు. తల్లికి వందనం ఇచ్చే సమయంలో చంద్రబాబు గారు మాట్లాడుతూ... ఇక అన్ని హామీలు నేరవేర్చామని, ఎవరైనా ప్రశ్నిస్తే వారి నాలుక మడత పెడతామని ప్రజలను బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మీడియా ప్రతినిధులపై అనవసరమైన కేసులు పెడుతూ వేధిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో నిరుద్యోగ భృతి ఎక్కడ అని, మహిళలకు ఉచిత బస్సు ఎక్కడ అని, నెల నెల మహిళలకు ఇస్తామన్నా 1500 రూపాయలు ఎక్కడ అని, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు పెన్షన్ ఎక్కడ అని నిలదీశారు. మొత్తంగా 147 హామీలు ఇచ్చి ఒకటి రెండు హామీలు నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని,సరైన సమయంలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి సమాధానం చెబుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు తమ పార్టీ పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ సమావేశం లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజును మర్యాద పూర్వకంగా కలిసి..

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 16** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును బర్రింకలపాడు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి, విజయ్ నాయక్ లు అలాగే పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కోవాసు జగదీశ్వరిని శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ ఉన్నారు.

## ఉమ్మడివిశాఖ జిల్లా కార్యకర్తల సమీక్ష సమావేశానికి హాజరైన అనంతగిరి మండలం టి.డి..పి నాయకులు



**అనంతగిరి జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్. శంకర్.** జూన్ 21.వ తేదీ విశాఖపట్నం జరుగు ఇంటర్నేషనల్ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సోమవారం నాడు ఉమ్మడివి శాఖ పట్నం జిలా తెలుగుదేశం పార్టీ మంత్రులు.ఎమ్మెల్యేలు. నాయకులు.కార్యకర్తలు తదితర ప్రతినిధులతో ఉమ్మడి విశాఖ జిల్లా వైజాగ్ కాన్ఫిడెన్స్ హాల్లో కార్యకర్తలసమీక్ష సమావేశం నిర్వహించారు.. కార్యకర్తలను ఉద్దేశించి ప్రియతమ నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి అనగా ఉచిత గ్యాస్. తల్లికి వందనం. వంటి బహుత్రమైన పథకాలు అమలు చేయడం జరిగిందని మునుముందుకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందని చంద్రబాబు నాయుడు అన్నారు ఈనెల 21.వ తేదీన విశాఖలో యోగా దినోత్సవ కార్యక్రమం జరుగుతుందనికార్యక్రమానికి ఐదు లక్షల మంది ప్రజలుతోయోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. ప్రజలు. నాయకులు.కార్యకర్తలు అధికారులు. అనధికారులు యావన్మంది ప్రజానీకం హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తల సమావేశంలో కోరారు. విశాఖపట్నం అంటే తనకు ఎంతో ఇష్టమని విశాఖ లోయోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. పార్టీ ప్రధాన కార్యదర్శి భీమరాజు నాయకులు బిడ్డ మహేష్.పాడి నగేష్. నానాజీ.సోములు. మహిళా కార్యకర్త పి. అప్పలస్వామి. సూరిబాబు డి రామకృష్ణ. దేముడు శంకర్రావు తదితరులు హాజరయ్యారు .

## పాలకొల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ గా యర్రా మాధురి



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్.(కొట్టి రామం.)** జూన్ 16. పాలకొల్లు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి సూపరిటెండెంట్ గా నియమితులైన యర్రా మాధురి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధురి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తామని, ఆసుపత్రిని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని అన్నారు. మంత్రివర్యులు రామానాయుడు సూచనలను అనుసరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు.

## విద్యార్థుల తల్లులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం....

**మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అద్దంకి నాగార్జున్ యాదవ్...**



**ప్రజా జ్యోతి తుగ్గలి** సూపర్ సిక్స్ పథకం లో భాగంగా విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో నిధులు రూ. 13వేలు తల్లి అకౌంట్లో జమ చేయడం పట్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అద్దంకి నాగార్జున్ యాదవ్ కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు .ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన తల్లికి వందనం పథకంలో ఒకే ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారికి ఒక్కొక్కరికి రూ 15వేలు చొప్పున తల్లులు అకౌంట్లో జమ చేస్తామని ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల అభివృద్ధికి రూ, 2వేలు మినహాయించడం సరైన పద్ధతి కాదన్నారు.పాఠశాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వా అనుకుంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలి కానీ!రూ 2వేలు తగ్గించడం తల్లులు మనోభావాలు దెబ్బతీసేలా ఉందని నాగార్జున యాదవ్ విమర్శించారు.విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధిలోకి వెళ్లాలని ప్రభుత్వం అనుకుంటే వెంటనే తల్లుల అకౌంట్లోకి జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ గారిని కలిసిన




**16-06-2025 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** వెల్దుర్తి మండలం ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నందు పిల్లలను ఇంటి నుండి స్కూల్ కి బస్సులో తీసుకుపోతున్న సందర్భంలో చాలామంది డ్రైవర్లు మద్యం సేవించి ప్రమాదానికి గురి చేస్తున్నారు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు ఫిట్నెస్ లేని బస్సులను ఉపయోగించుకుంటూ పిల్లలకు ఇబ్బంది కి గురి చేస్తున్నారు చాలా ప్రైవేట్ స్కూల్స్ వారు అధిక ఫీజులు వసూలు చేస్తూ భారం మోపుత్తు విద్యనే వ్యాపారంగా చేస్తూ జీవనం పొందుతున్నారు జిల్లాలోని విద్య నిర్లక్ష్యం లేకుండా పిల్లలకు క్రమంగా విద్యను అందించి చైతన్యవంతులను చేయాలి నెలకు ఒక హాస్టల్ మండలం గ్రామ స్కూళ్లపై విజిట్ చేపట్టి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించి స్కూల్ మౌలిక వస్తువులపై పరిశీలించి హాస్టల్స్ ప్రభుత్వ స్కూల్ ప్రైవేట్ స్కూల్ లపై నిత్యం నిఘా ఉంచి అధిక ఫీజులకు పాల్పడుతున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు చేపట్టి ప్రభుత్వ స్కూళ్లకు వసతులు కల్పించి పిల్లలు అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదిగేందుకు సంరక్షణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ గారిని కోరడమైనది ఈ కార్యక్రమంలో కే రంగస్వామి ఆచారి వడ్డే రంగస్వామి ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ. ఎమ్మార్పీఎస్ఎస్ వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు శ్రీరాములు మాదిగ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్లకు వరాలు.. పేదలకు శాపాలు

**సూపర్ సిక్స్ హామీలకే పరిమితం.. అమలులో జాప్యం ‘దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన’ అనే బుక్లెట్ ను ఆవిష్కరించిన సిపిఎం**

**గుంతకల్లు హంపి రెడ్డి భవన్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.**




**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో కార్పొరేట్ సంస్థలకు వరాలు కురిపిస్తూ పేదలకు హామీలతోనే సరిపెడుతూ సంక్షేమాభివృ ద్ధిని విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12వ తేదీతో ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఏడాదిలో కొనసాగించిన పాలన విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రూపొందించిన ‘దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన’ పేరుతో రూపొందించిన బుక్లెట్ను సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శి వర్గ సురేంద్ర, రంగమ్మ, పార్టీ సీనియర్ నాయకులు డి. శ్రీనివాసులు,పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, సూరి, తిమ్మప్ప, ఉలిగప్ప, మస్తాన్, తదితరులతో కలిపి బుక్ లెట్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలమంతా ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలు లో నత్తనడక పాలనలా సాగుతోందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల వేలాది ఎకరాల భూములు ఇస్తూ పేదలకు ఇంటి స్థలం ఇవ్వడా నికి 30 జీవో అమలు చేయడం లేదనిమండిపడ్డారు. మతోన్మాదాన్ని పెంచే విధంగా పాలన నడుస్తోందన్నారు. సూపర్ సిక్స్లో నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఊసే లేదన్నారు. 20 లక్షల ఉద్యోగా లు ఇస్తామన్న హామీ ప్రస్తావనే లేదన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలన్నారని కేవలం మెగా డిఎస్సీ 16,400 పోస్టులు మాత్రం ప్రకటించి పరీక్షలు పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇంత వరకు ఒక్క ఉద్యోగం ఎక్కడ ఇవ్వలేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఊసే లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక నిధి అమలైన పరిస్థితి లేదన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 సంవత్సరానికి రూ.18 వేలు, 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు ఉన్న మహిళకు ఇస్తామని ఇచ్చిన హామీ అమలు ఊసే లేదన్నారు. ఈ ఏడాది వీరికి రూ.32,400 కోట్ల ఎగ్గొట్టారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. తల్లికి వందనం పేరుతో రూ.10 వేల కోట్లు ఇచ్చామం టూ గొప్పలు చెబుతున్నారని, ఇదే ఏడాది చూస్తే విద్యుత్ ఛార్జీల భారం రూ.15500 కోట్లు ప్రజల నెత్తిన భారాన్ని మోపారని విమర్శించారు. జిల్లాలో హెచ్ఎల్సి ఆధునీకర ణ పనులు చేపట్టలేదని, హంద్రీనీవా పిల్ల కాలువలు తవ్వకుండా లైనింగ్ పనులు చేస్తున్నారని అన్నారు.అలాగే టిడ్కో, జగనన్న ఇళ్ల పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారని తిరిగి వాళ్లకి ఇళ్లను కట్టబెట్టకుండా అన్యాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కౌలు రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. 319 జీవో ప్రకారం దేవాలయ భూముల ను 33 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం ద్వారా కౌలు రైతుల కు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు, మిర్చికి రూ.11700 గిట్టుబాటు ధర లేకపోతే ధర పెంచి కొనుగోలు చేస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. సోలార్ పేరుతో జిల్లాలో లక్షలాది ఎకరాలు భూమి సేకరించి రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. అలాగే కార్మిక చట్టాలను సవరించి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం, మహిళలను రాత్రి డ్యూటీలు చేయించుకోవచ్చని సవరించడం దుర్మార్గం అన్నారు. స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్ కార్మికులందరికి సంక్షేమ పథకాలు వర్తింపజే యాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి రోజు వేతనం రూ.600 ఇవ్వాలని, 200 రోజుల పని, బిల్లులు చెల్లించాలని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడా నికి ప్రజలందరూ కలిసి సిపిఎం పార్టీ,ప్రజాసంఘులు చేసే ఉద్యమాలలో పాల్గొని సాదించుకోవాలన్నారు.

## రైతాంగానికి ప్రభుత్వం పెద్దపీట

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం**

**జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**





**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** రైతాంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండల కేంద్రంలో విత్తనాల గోదాం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి విత్తనాలను సాగులో వేయడం ద్వారా నేల సారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహదాసు రమణయ్య , జనసేన నాయకులు సువ్వాడ రామారావు , ఎంపీటీసీ మజ్జి వెంకట రమణ , వార్డు మెంబర్లు కరిమజ్జి చంద్రు నాయుడు , కర్లీ సీతారాం , అగ్రికల్చర్ అసిస్టెంట్ పూర్ణిమ , సెక్రటరీ చంద్రశేఖర్ , కూటమి నాయకులు , కార్యకర్తలు , పాల్గొన్నారు

## వాహనదారులు సరియైన పత్రాలు కలిగి ఉండాలి

**వాహనదారులు ట్రాఫిక్ నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఎస్సై బోనగిరి రాజు**








**కంచికచర్ల, జూన్ 16 (ప్రజాజ్యోతి)** వాహనదారులు ట్రాఫిక్ నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కంచికచర్ల స్థానిక ఎస్సై బోనగిరి రాజు అన్నారు. పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టి వాహనదారులకు స్థానిక రంగా సెంటర్లో మైకు ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.గంజాయి, మత్తుపదార్థాలు, సారా, అక్రమ ఇసుక, ఇతర ప్రాంతాల మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు ఆయన మాట్లాడుతూ అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనాలను వెంటనే గుర్తించి ఆ సైలెన్సర్లను తొలగిస్తామన్నారు. హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి రికార్డులలు సక్రమంగా లేని వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖపట్నం లో నిర్వహించిన సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



**పాతపట్నం, జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్బీ** విశాఖపట్నంలో ఈనెల 21వ తేదీన జరగబోయే యోగా దినోత్సవం ఏర్పాట్లపై నౌహోటల్ లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి సహచర శాసనసభ్యులతో కలిసి పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు

## జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం”

**పుస్తకం ఆవిష్కరణ చేసిన మాజీమంత్రి శ్రీరంగనాథరాజు.**



**పోడూరు, జూన్ 16,ప్రజాజ్యోతిన్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ప్రభుత్వ వైఫల్యాలపై” జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం” పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సోమవారం మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆవిష్కరణ చేశారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ పుస్తకంలో పలు అంశాలు గూర్చి వివరించారు. ఈ పుస్తకంలో అరాచకాలు, దుర్మార్గాలు, దిగజారిన లా అండ్ ఆర్డర్, రెడ్ బుక్కు రాజ్యాంగం తీవ్ర అధికార దుర్వినియోగం తప్పుడు కేసులు, మహిళలు చిన్నారులపై గోరాలు వంటి అంశాలు ఉన్నాయన్నారు.చంద్రబాబు మరోసారి అట్టర్ ప్లాప్ అయ్యారని, బాబు మేనిఫెస్టో చెత్తబుట్టలోకి, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం, అయ్యిందన్నారు.కూటమిది డైవర్షన్ పాలిటిక్స్ అని విద్యా వైద్యం వ్యవసాయం నిర్వీర్యంఅయ్యాయన్నారు. పారిశ్రామిక రంగం వెలవెల, ఉద్యోగాలు వేసుడు లేదు పీకుడే తప్ప చేసింది లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆశలు ఆవిరి అయ్యాయని, అంతులేని అవినీతి జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం....




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై వచ్చిన ఆగస్టీన్ ను పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పని చేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్,ఉపాధ్యాయులు సుధాకర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి యువ నాయకులు




**తాళ్లపూడి,జూన్16, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల నూతన తహసిల్దార్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ లక్ష్మి లావణ్య తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ. సోమవారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తాడిపూడి గ్రామానికి చెందిన పలు సమస్యలపై చర్చించినట్లు సమాచారం. గ్రామానికి సంబంధించి ఎటువంటి సమస్యలు అయినా సరే తనకు తెలియజేయవచ్చునని ప్రజాసమస్యలపైఎప్పటికప్పుడు పరిష్కార దిశగా పనిచేస్తానని ఆమె తెలిపారు

## పల్లా కుటుంబాన్ని పరామర్శించిన ఎస్.రాజీవ్ కృష్ణ



**కొవ్వూరు/తాళ్లపూడి,జూన్16, ప్రజాజ్యోతి న్యూస్** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రిమాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం ఇటీవల మరణించడం జరిగింది. విశాఖపట్నంలోని పల్లా నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొవ్వూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు పారిశ్రామికవేత్త ఎస్.రాజీవ్ కృష్ణ ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు ముళ్ళపూడి బాపిరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారా యుడు,గారపాటి శ్రీనివాస్ తదితర నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు

# ఉన్నత విద్యను భ్రష్టు పట్టించిన కూటమి ప్రభుత్వం.

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..**
**పేద విద్యార్థులపై భారం ...**
**ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం...**

**పాతపట్నం జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్..** ఫీజు రీయింబర్స్మెంట్ అందకపోవడంతో, కళాశాలలు విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్నాయని, దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ రెడ్డి శాంతి గారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదింటి బిడ్డల ఉన్నత చదువులకు కూటమి సర్కారు గండి కొడుతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వం (వైఎస్సార్సీపీ) అమలు చేసిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను నిలిపివేసింది. చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తోంది. దీనివల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని, వారి భవిష్యత్తు అంధకారంలో పడుతుందని అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకం సామాజిక న్యాయానికి, పేదల ఉన్నతికి దోహదపడేదని, దీనిని నిర్లక్ష్యం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం పేదల ఆశలపై నీళ్లు చల్లుతోందని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన 'జగనన్న విద్యా దీవెన', 'జగనన్న వసతి దీవెన' వంటి పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది, దీనివల్ల వేలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కొండలా పేరుకుపోవడంతో కళాశాలల మనుగడ, విద్యార్థుల భవిష్యత్తు పెను ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు చెల్లింపులు చేయకపోవడం యావత్ కళాశాలల ఉనికినే ప్రశ్నార్థకమైందన్నారు. విద్యార్థులకు హాస్టల్ మెయింటెనెన్స్ కింద అందించే మొత్తాన్ని కూడా నిలిపివేయడంతో పేదింటి బిడ్డలకు ఉన్నత విద్య భారంగా మారిందని అన్నారు. గతంలో వసతి దీవెన కింద ఈ మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వేసినప్పుడు కళాశాలల హాస్టల్లో విద్యార్థులు సకాలంలో చెల్లింపులు చేసేవారని, తద్వారా కళాశాలలు ఆర్థికంగా బలంగా ఉండేవని ఆమె గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ వ్యవస్థను తీవ్రంగా నాశనం చేయడంతో విద్యార్థులు హాయిగా కళాశాలలకు వెళ్లి చదువుకునే వాతావరణాన్ని దెబ్బతీసిందన్నారు. "పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్స్‌ను అమలు చేసిన చరిత్ర దేశంలో వైఎస్ జగన్ దక్కుతుంది". అంతకు ముందు వరకు ప్రభుత్వం నుంచి అరకొర చెల్లింపులు ఉండటంతో పేదింటి బిడ్డలు ఉన్నత చదువుల కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. కానీ, 2019 తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఐదేళ్లు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సాగిన చదువులు ఏడాదిగా కుదుపులకు గురవుతున్నాయన్నారు.విద్యార్థుల చదువులను బాధ్యతగా తీసుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రాజకీయ ధోరణితో అంధకారంలోకి నెడుతోందని ఆమె విమర్శించారు. లక్షలాది మంది పేదింటి విద్యార్థుల కుటుంబాల్లో ఆందోళన నెలకొందని, అప్పులు చేసి సర్టిఫికెట్లు, పరీక్షలకు హాల్ టికెట్లు తీసుకుంటున్న దుస్థితి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం



చేశారు.కూటమి ప్రభుత్వం కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ పై అడపాదడపా మాట్లాడుతూ... సకాలంలో చెల్లింపులు చేసేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటోంది, కానీ, ఇప్పటికీ రూ. 4,200 కోట్ల వరకు బకాయిలు కనిపిస్తున్నాయన్నారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులు, కళాశాలల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తాళ్లపూడి మండల నూతన తహసిల్దార్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ఎన్.




లక్ష్మీ లావణ్య ను తాళ్లపూడి ఎస్సై. టి రామకృష్ణ. సోమవారం పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు మండలానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మండలానికి సంబంధించి పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో లా అండ్ ఆర్డర్ కి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా పనిచేస్తానని ఆమె తెలిపారు

## డి పట్టా ఉన్న ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

సిపిఐ



**16-06-2025 (ప్రజా జ్యోతి )** వెల్దుర్తి మండలం పరిధిలో అన్నదాత సుఖీభవ డీ పట్టా ఉన్న ప్రతి రైతుకి వర్తింపజేయాలని సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు. చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు అనీలు రైతు ఎలా రాముడు కలిసి మండలం వ్యవసాయ శాఖ అధికారికి అక్బర్ బాషా సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ కూటమి ప్రభుత్వం అమలు పరుస్తూ డీ పట్టా ఉన్న రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తింప చేయాలని చాలామంది రైతులు ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అన్నదాత సుఖీభవ వర్తింప చేయదని అధికారులు చెప్తున్నారు అదేవిధంగా 20వ తారీకు లాస్ట్ డేట్ కావడంతో చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఆలోచించి తేదీలను ప్రకటించాలని కోరారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి డి పట్టా ఉన్న ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలని లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు

## జగన్ అంటే నమ్మకం పుస్తక ఆవిష్కరణ వైఎస్సార్ సీపీ నేతల సమక్షంలో కార్యక్రమం



**భీమవరం, జూన్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యం వహించారు. పుస్తక ఆవిష్కరణలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, నర్సాపురం పార్లమెంటు పార్టీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు, పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జి గుడాల శ్రీ హరి గోపాలరావు (గోపి), ఎంఎల్సీ కవురు శ్రీనివాస్, మాజీ చైర్మన్ శ్రీ పెండ్ర వీరన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ ఇంచార్జి చినిమిల్లి వెంకటరాయుడు, కోడే యుగేందర్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి పెచ్చేటి కృష్ణాజి, జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలు జోగాడ ఉమామహేశ్వరరావు, దేవ రాజేష్, మామిడి శెట్టి చిట్టిబాబు, వీరా మల్లికార్జునుడు, రామరాజు, లక్ష్మి విమల, హేమలత, జ్యోతి కుమారి తదితరులు పాల్గొన్నారు. పుస్తక ఆవిష్కరణ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల నమ్మకానికి ప్రతిరూపంగా జగన్ గారి నాయకత్వం నిలుస్తుందని, చంద్రబాబు పాలనలో ఎదురైన మోసాలపై ఈ పుస్తకం వివరణాత్మకంగా వివరిస్తుందన్నారు.

## సభ్యులకు ఉచిత ట్యాబ్లెట్‌ల పంపిణీ

**పేదరిక నిర్మూలన సేవలకు సాంకేతిక మద్దతు**



**అన్నవరం, జూన్ 16 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ప్రత్తిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు మండలంలోని పెద శంకర్లపూడి గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు ఉచిత సామ్‌సంగ్ ట్యాబ్లెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ శాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ రాజా స్వయంగా ట్యాబ్లెట్‌లను అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తున్న మెప్మా సభ్యులకు ఈ ట్యాబ్లు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ట్యాబ్లెట్‌ల సాయంతో ఆర్థిక, సాంకేతిక, ఆరోగ్య మరియు సామాజిక అభివృద్ధి సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ "ఎస్‌హెచ్‌జీ ఎస్‌ఎల్‌ఎఫ్ గ్రూపుల నిర్మాణం, ఆధార్ సీడింగ్, బ్యాంక్ లింకేజ్, స్త్రీనిధి, వడ్డీలేని రుణాల నిర్వహణ వంటి కార్యకలాపాల్లో ఈ ట్యాబ్లు ఉపయోగపడతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 26 మంది రిసోర్స్ పర్సన్స్‌కు ట్యాబ్లెట్‌లను పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, మెప్మా అధికారులు, గ్రూప్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కంట్రోల్‌కు కొత్త జోరు బాపట్లకు 16 పోలీస్ బైక్‌లు


**జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రారంభం ర్యాలీతో ప్రజలకు అవగాహన**



**బాపట్ల జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ట్రాఫిక్ డ్యూటీ కోసం ప్రత్యేకంగా కేటాయించిన 16 ద్విచక్ర వాహనాలను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో వాహన ప్రారంభోత్సవం జరిగింది.అనంతరం పోలీసులు హెల్మెట్ అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కలెక్టర్ కార్యాలయం, చీలు రోడ్, పాత బస్టాండ్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులలో ఎక్కువ మంది హెల్మెట్ ధరించకపోవడమే ప్రాణనష్టం ప్రధాన కారణం అని ఎస్పీ హెచ్చరించారు. తలకు గాయాల నుండి రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు సూచించారు.ఈ కొత్త వాహనాల్లో 15 టీవీఎస్ అపాచీ ఆర్‌టిఆర్ బైక్‌లు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ఉన్నాయి. వాటిని పోలీస్ సైరన్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, ప్రథమ చికిత్స కిట్‌లతో ఆధునికంగా సమీకరించారు. బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి, మార్టూరు, చెరుకుపల్లి, భట్టిప్రోలు పట్టణాలతో పాటు సూర్యలంక, వాడరేవు వంటి పర్యాటక ప్రాంతాల్లో పెట్రోలింగ్ కోసం వీటిని వినియోగించనున్నారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, ఎస్.బి. ఇన్‌స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్.ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పడం పట్టు చీరలకు జాతీయ గుర్తింపు

**చేనేతలకు మంచి రోజులు : కలెక్టర్ వెంకట మురళి**




**బాపట్ల జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కుప్పడం పట్టు చీరలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించడంతో చేనేత రంగానికి మంచి రోజులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం కలెక్టర్‌ను కలిసిన చేనేత సహకార సంఘాల నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. కేంద్ర ప్రభుత్వానికి నిరంతరం నివేదికలు పంపడం వల్లే గుర్తింపు వచ్చిందని నేతలు అభినందించారు. చీరాలకు డిమాండ్ పెరిగి కార్మికుల ఆర్థిక స్థితి మెరుగవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, చేనేత శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు, సంఘాల ప్రతినిధులు దివి రాంబాబు, జీవి నాగేశ్వరరావు, నాంచారయ్య, శ్రీనివాసరావు, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# విద్యా సంవత్సరం లో భాష విబేధాలు






**పాతపట్నం, జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్.** ఆంధ్ర, ఒరిస్సా సరి హద్దులు లో ఒరిస్సా ప్రాంతం లో తెలుగు వారు, ఆంధ్ర ప్రాంతం లో ఒరియా వారు, పూర్వం నుండి, తర తర లుగా ఉంటున్నారు. భాషా మైనారిటీ ప్రాప్తి కి భాష ప్రాతిపదికన ఏ భాష కు చెందిన ప్రజలు నివాసం ఉంటే ఆ భాష కు చెందిన స్కూల్స్, టీచర్స్, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి,ఎక్కువ గా సరిహద్దు ల్లో ఇ సమస్య ఉత్పన్నమవుతోంది అందులో బాగంగా శ్రీకాకుళం జిల్లా కు ఒరిస్సా లో ఉన్న గజపతి జిల్లా బోర్డర్ లో భాష విభేదాలు ఎక్కువ గా వస్తుంటాయి. పాతపట్నం, పర్లకిమిడి, ఇచ్ఛాపురం, బరంపురం, ప్రాంతాల్లో టీచర్స్ సమస్య, ఒరియా, తెలుగు భాష విబేధాలు, తెలుగు వారు అంటే ఒరిస్సా లో చులకన భావం ఎక్కువ ఒరిస్సా లో గజపతి జిల్లా పర్లాకిమిడి కేంద్రం గా టీచర్ ట్రైనింగ్ స్కూల్ తెలుగు వారికి ఉండేది, అది ఎత్తే సారు, తెలుగు టీచర్స్ లేకుండా అప్పోయిన్మెంట్ ఆపేసారు. తెలుగు వారికి ఒరియా బలవంతం విద్యా గా మార్చారు. ఏపీ నెంబర్ వాహనం ల కు అపారద రుసుము లు భారీ గా ఉంటుంది. నీటి ప్రవాహం, భూములు, అన్నీ చోట్ల సమస్య లు తో సతమవుతున్న తెలుగు వారు పిల్లలు భవిష్యత్తు దృష్టిలో పెట్టు కొని ఆంధ్ర కి వలస బాటపట్టేరు. దీని తో పాతపట్నం, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రాంతాలలో ఒడిశా తెలుగు ప్రజలు స్థిర పడుతున్నారు. ఒరిస్సా లో తెలుగు వారి మనుగడ కష్టమే ,ఇది ఇలా ఉండగా పాతపట్నం మండలం, పాతపట్నం,బూరగాం ,కాగువాడా ,కోర్సవాడ, సీతారాంపల్లి, తెంబూరు, ఒరియా భాష కు చెందిన వారు ఉన్న చోట ఒరియా స్కూల్స్ ఉన్నాయి.ప్రమోషన్ ల పై ఇతర స్కూల్స్ కు టీచర్స్ బదిలీ పై వెళ్లి పోవడం తో చంగుడి గ్రామం లో ఒరియా టీచర్స్ వాంటింగ్ రావడం జరిగింది, దీనితో ఒరియా ప్రజలు ఒరియా టీచర్స్ పోస్టు భర్తీ చేయాలని చంగుడి గ్రామం లో ఐక్యత తో సమావేశ్యమయ్యారు .పాఠశాల వద్ద ధర్నా చేపట్టేరు.అయితే ఈ గ్రామం టీడీపీ కి పట్టుకొమ్మ, దాంతో స్థానిక ఒరియా ప్రజలు నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు స్పందించి వెంటనే ఒరియా టీచర్స్ నియామకం చేయాలని కోరుతున్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తాసిల్దార్ కు వినతి




**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని గ్రామాలలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి. రామాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ రమాదేవికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా రామాంజనే యులు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు కూలి పనులకు చేసుకొని జీవించేవారికి చాలామందికి ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు అర్జీలు ఇచ్చిన వీరికి ఇంటి స్థలాలు మంజూరు చేయలేద ని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నిరుపేదలకు గ్రామాల లో మూడు సెంట్లు, పట్టణాల లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.జక్కన్న,పి. బషీర్,ఎస్.ఆశ బి,లక్ష్మీదేవి, పార్వతమ్మ,తులసమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో ట్రాఫిక్ తనిఖీలు పత్రాలు లేనివాహనాలకు చలాన్లు



**బాపట్ల జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ నియమాల అమలుపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు.టౌన్ సీఐ రాంబాబు నేతృత్వంలో ట్రాఫిక్ తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఎస్ఐ విజయ్‌కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు పరిశీలించారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను ఆపి చలాన్లు విధించారు.ప్రమాదకర డ్రైవింగ్ చేస్తున్న వారిపై నోటీసులు జారీ చేశారు. చట్టాలను అతిక్రమించే వారిని ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరించారు.ప్రజల ప్రాణ రక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే ప్రమాదాలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.వాహనదారులు నియమాలు తప్పక పాటించాలని కోరారు.తనిఖీల సందర్భంగా స్థానిక ప్రజలందరిలో అవగాహన,కలిగించబడింది, అవసరమైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని పోలీసులు సూచించారు.
ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సహకారం

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా తీరు, కేబినెట్ సమావేశాల నిర్వహణ, ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన వెల్లడించిన వివరాలు తీవ్ర చర్చకు దారి తీశాయి. తన పార్టీ నిబద్ధతను, రాజకీయ ప్రత్యర్థులపై తన వైఖరిని స్పష్టం చేస్తూ.. మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్ చాట్‌లో ఈటల కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పాలనా విధానం ఎలా ఉండేదో ఈటల రాజేందర్ తన అనుభవాలను పంచుకున్నారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి పదిహేను రోజులకొకసారి తప్పనిసరిగా కేబినెట్ సమావేశం జరిగేది. మంత్రులుగా మేము తీసుకున్న చిన్నపాటి నిర్ణయాలను కూడా కేబినెట్ ముందు ఉంచండి, కేబినెట్ అనుమతి తీసుకోండి అని ఆయన మాకు పదేపదే సూచించేవారు' అని ఈటల గుర్తు చేసుకున్నారు. ఇది గత ప్రభుత్వంలో పాలనా వ్యవహారాల్లో పారదర్శకత, సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యత ఇచ్చేవారనడానికి నిదర్శనంగా ఆయన చూపారు.కాళేశ్వరం ప్రాజెక్టు వంటి భారీ ప్రాజెక్టుల విషయంలోనూ ఇదే విధానం ఉండేదని ఈటల స్పష్టం చేశారు. 'కాళేశ్వరం మీద కూడా ప్రతీ చిన్న విషయాన్ని కేబినెట్లో కూలంకుషంగా చర్చించాము' అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న విచారణ, ప్రభుత్వాల మధ్య



విమర్శల నేపథ్యంలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కాళేశ్వరం అంశంపై తాను, కేసీఆర్, హరీష్ రావులు విచారణ కమిషన్ ముందు ఒకే మాట చెప్పామనడం సరికాదని, నాటి నిర్ణయాలు సమిష్టిగా తీసుకున్నవేనని ఈటల వివరించారు. కుంగిన పిల్లర్లను బాగు చేయించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టవద్దని, మేడిగడ్డ బ్యారేజీని తక్షణమే పునరుద్ధరించి, రైతులకు భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈటల రాజేందర్ తన రాజకీయ వైఖరిని స్పష్టం చేస్తూ.. కేసీఆర్‌ను రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తానని పునరుద్ఘాటించారు. 'భూలోకంలో నాకు నరకాన్ని చూపిన వ్యక్తి కేసీఆర్' అని బీఆర్ఎస్‌లో తన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ ఎదురైతే నమస్కారం పెట్టే సంస్కారం తనకు ఉందని, అది తన వ్యక్తిగత గుణమని వివరించారు.తెలంగాణలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చే సత్తా ఉందని.. బీఆర్ఎస్‌తో విలీనం తమకెందుకని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదలను రేవంత్ టచ్ చేశారు.. అదే కాంగ్రెస్ పతనానికి పునాది వేసిందని ఆరోపించారు. 40 ఏళ్ల క్రితం పట్టా ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు ఇళ్లను కూల్చేస్తే ఎలా అని ప్రశ్నించారు. మరో 20 ఏళ్లపాటు కాంగ్రెస్‌కి ఓటేసే పరిస్థితి లేదంటూ ఈటల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, కేంద్రం నుంచి అనేక ప్రాజెక్టులు తెలంగాణకు తీసుకువచ్చామని కిషన్‌రెడ్డి తరచుగా చెబుతుంటారు. టెక్స్‌టైల్ ప్రాజెక్ట్, జహీరాబాద్‌లోని ఇండస్ట్రియల్ పార్క్, పసుపు బోర్డు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటివి బీజేపీ కృషి వల్లనే వచ్చాయని, కాంగ్రెస్ మంత్రులు తమ వల్లనే వచ్చాయని చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఈటల మండిపడ్డారు. "మా వల్లనే వచ్చాయని చెప్పుకుంటున్నవారిని ఈడ్చి కొట్టాలి" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మెట్రో నెక్స్ట్ ఫేజ్‌కు కేంద్రం సహకారం అందిస్తుందని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్రమైన వాదోపవాదాలకు అద్దం పడుతున్నాయి.

# లోకేష్ జీవితాన్ని చంద్రబాబు నాశనం చేశారు

**కర్నూలు :** తెలుగుదేశం పార్టీ ఎంతో తనకు ఎంతో గౌరవమని, తనకు చాలా మంది సన్నిహితులు ఆ పార్టీలో ఉన్నారని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ అన్నారు. అయితే టీడీపీ బాధ్యతల నుంచి చంద్రబాబు తప్పుకుని, యువనేత నారా లోకేష్‌కు బాధ్యతలు అప్పగించానలి ఏపీ సీఎంకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచించారు. తన కుమారుడు లోకేష్ జీవితాన్ని చంద్రబాబు నాశనం చేస్తున్నారని, దయచేసి తాను చేసే సూచనను పాటించాలంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారుకర్నూలులో వక్ఫ్ బోర్డు, వక్ఫ్ భూముల గురించి జరిగిన కార్యక్రమంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాల్గొని ప్రసంగించారు. కుమారుడు, యువనేత నారా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీని అప్పగించాలని ఏపీ సీఎం చంద్రబాబుకు అసదుద్దీన్ ఒవైసీ సూచించారు. లోకేష్ జీవితాన్ని ఎందుకు నాశనం చేస్తున్నారు, ఎలాగూ మీరు జూనియర్ ఎన్టీఆర్‌కు టీడీపీ పగ్గాలు అప్పగించే అవకాశం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పేరు ఎత్తడంతోనే అక్కడున్న వారు గట్టిగా అరవడంతో అసదుద్దీన్ షాకయ్యారు. జూనియర్ ఎన్టీఆర్‌కు అంత పాపులారిటీ ఉందా, నాకు తెలియదని వ్యాఖ్యానించారు. టీడీపీ పగ్గాలు ఎన్టీఆర్ చేపట్టే ఛాన్స్ ఉందా



అన్నారు. 9 ఏళ్లు చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేశారు. విభజిత ఏపీకి సైతం 5 ఏళ్లు సీఎంగా సేవలు అందించారు. నీ కెరీర్‌లో చాలా చూశావు. ఇక నారా లోకేష్‌కు అవకాశం ఇవ్వాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నితీష్ కుమార్, కుమారస్వామి లాంటి వాళ్లకు పిల్లలపై ప్రేమ, వారి భవిష్యత్ కోరుకుంటే యువతకు అవకాశం ఇవ్వాలి. మా భూములు మా ఇష్టం, మాకు నచ్చింది చేసుకుంటాం. దానిపై మీకు హక్కు ఏముంది. మీ పిల్లలనే మీరు నమ్మనప్పుడు వక్ఫ్ బోర్డు లాంటివి ఏం నమ్ముతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హిందూత్వ అజెండాతో వస్తే, చంద్రబాబు వస్తారా, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి వచ్చి మాకు మద్దతుగా నిలుస్తారా అని ప్రశ్నించారు. సెక్యులరిజం పేరుతో చీప్ పాలిటిక్స్ చేయకూడదని సూచించారు. జగన్ మోహన్ రెడ్డి కనీసం మమ్మల్ని నమ్ముతామని అంటారు. వక్ఫ్ బోర్డులో మార్పులను వైసీపీ ఎంపీలు వ్యతిరేకించినందుకు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు. వాళ్లు కనీసం మాకోసం మాట్లాడతారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు ఉంటారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్య మతస్తులు ఉండకూడదు అని చంద్రబాబు, టీటీడీ చెబుతున్నాయి. అలాంటిది వక్ఫ్ బోర్డులో నాన్ ముస్లింలు ఇద్దరు ఎలా ఉంటారు. అయితే టీటీడీ బోర్డులో అన్య మతస్తులను ఎందుకు తొలగిస్తున్నారు. సెక్యూలరిజం ఎక్కడుందని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. హిందూ ఆలయాలు, బోర్డుల్లో అన్య మతస్తులు ఉండరాదని చెప్పే మీరు, వక్ఫ్ బోర్డుల్లో, మా దర్గా టీమ్స్ లో ముస్లిమేతరులు ఎందుకు ఉండాలి. హిందువులకో న్యాయం, ముస్లింలకు ఓ న్యాయమా అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు.

## సిట్ ముందు హాజరైన మహిపాల్ రెడ్డి

**వికారాబాద్ :** ఫోన్ టాపింగ్ కేసులో వికారాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జడ్పిటిసి ఫోరం మాజీ అధ్యక్షుడు పీలారం పట్లోళ్ల మహిపాల్ రెడ్డికి ప్రత్యేక విచారణ బృందం (సీట్) నుంచి పిలుపు వచ్చింది. ఈ కేసులు సంబంధించిన సాక్షాధారాల గురించి తెలుసుకునేందుకు మైపాల్ రెడ్డి రావాలని సిట్ అధికారులు సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీట్ కార్యాలయంలో అధికారుల ఎదుట ఆయన హాజరుఅయ్యారరు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కీలక నేతగా మైపాల్ రెడ్డితో ఎవరెవరు మాట్లాడుతున్నారనే సమాచారాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తెప్పించుకున్నట్లుగా ఫోన్ టాపింగ్ కేసు విచారణలో గుర్తించినట్లుగా సమాచారం.

## ఆర్ ఏం పి డాక్టర్ నిర్లక్ష్యం తో వైద్యం వికటించి జిమ్ కోచ్ మృతి

**మేడ్చల్ :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిదిలోని రిసాలబజార్ కు చెందిన జ్ఞానేశ్వర్ గత కొన్ని రోజులుగా జిమ్ కోచ్ గా పని చేస్తున్నాడు. రాత్రి బిర్యానీ తిన్నావా తర్వాత ఛాతీలో నొప్పి రావడంతో తన సోదరి సహాయంతో స్థానిక క్లినిక్ తీసుకువెళ్లగా, ఇది గ్యాస్ ప్రాబ్లెమ్ అని ఇంజక్షన్ ఇచ్చి పంపించగా, మృతుడు ఇంటికి వెళ్లిన కొద్ది సేపటికే మృతి చెందడంతో, మృతుని కుటుంబ సభ్యులు క్లినిక్ వద్ద ఆందోళన చేపట్టారు. ఆర్ ఏం పి డాక్టర్ బొల్లారం పోలీసులు అదుపులోకి తీసుకుని బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో నడుస్తోన్న రాక్షస రాజ్యం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూస్తుంటే రాక్షసుల రాజ్యం వచ్చినట్లు కనిపిస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రస్థాయిల ధ్వజమెత్తారు. నేడు సోషల్ మీడియాలో వచ్చిన వార్తను కూడా ఇబ్బందులు పెట్టేలా కేసులు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఫార్ములా కేసు విచారణ పైన ఏసీబీకి సంబంధించి ఆయన స్పందించారు. తెలంగాణ రాష్ట్రానికి ఏడు వందల కోట్ల రూపాయల పెట్టుబడి తెచ్చేలా ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహించడం పై కాంగ్రెస్ పార్టీకి ఓర్వలేని తరంగా మారిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో కనిపించేలా కేటీఆర్ ఈ రేసన్ నిర్వహించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల కష్టాలు తీర్చినందుకు కెసిఆర్ హరీష్ రావు పైన కేసులు పెట్టడం ఏమిటి అని ప్రశ్నించారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాలలో
# పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ తనిఖీ

**రంగారెడ్డి :** షాద్ నగర్ లోనీ నారాయణ పాఠశాల లో,కొన్ని ప్రవేట్ పాఠశాలలో నోటి పుస్తకాలు దందా చేస్తున్నారంటు మాట్లాడిన ఎస్ఎఫ్ఐ నాయకులు. పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు ఇక్కడే కొనాలి అని ఒత్తిడి చేస్తున్నారు అని అన్నారు. మరియు పాఠశాలలోనే లో నే యూనిఫామ్ కూడా అమ్ముతున్నారు. దీని వాళ్ళ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కాబట్టి విద్యా అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాల ఒక కమర్షియల్ బిల్డింగ్ కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల నడపడానికి అనుమతి ఎలా ఇచ్చారో విద్యా అధికారులు చెప్పాలి. ఆ బిల్డింగ్ పైన చూసినట్లయితే కమర్షియల్ బిల్డింగ్ అని రాసుంది మరి అధికారులు అనుమతి ఎలా ఇచ్చారు అన్నది అర్థం కాని పరిస్థితి. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, మరియు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, మరియు నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి. నోట్‌బుక్స్ ఖర్చు – ఒక ఆందోళన ప్రైవేట్ పాఠశాల తరచూ విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, మరియు ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్‌బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక సాధారణ నోట్‌బుక్ మార్కెట్‌లో రూ.50 ఉంటే, స్కూల్ అందించే నోట్‌బుక్ రూ.100 లేదా అంతకంటే ఎక్కువ ధరకు అమ్మబడుతుంది. ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదండ్రులకు అనవసర ఖర్చును తప్పనిసరి చేస్తుంది. కనీస ఆట స్థలం లేని నారాయణ పాఠశాల ఏదో చిన్న ప్లాట్ లో ఉంటూ దీన్ని ఆట స్థలం అని చెప్పడం జరిగింది మరి దీనికి అధికారులు ఎలా స్పందించారో అర్థం కాని తీరు. పాఠశాలలో ఏదో చిన్నచిన్న బాత్రూంలో తప్ప ఒక పాఠశాల ఉండవలసిన బాత్రూంలు మాత్రమే ఇక్కడ లేవు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివశంకర్,వినయ్, అశోక్, తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ :** గాంధీ ఆసుపత్రిలో ఇటీవల నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆసుపతిని సందర్శించారు. గత నెల రోజులుగా కరోనా కేసులు దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు తెలంగాణలోని నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆసుపత్రిని పరిశీలించారు. కరోనా సమయంలో గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును పరిశీలించారు. అనంతరం గాంధీ ఆసుపత్రిలోని కొన్ని విభా గాలలో పెరుగుతూ రోగుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. గాంధీ ఆస్పత్రి వైద్య యంత్రాంగం నుండి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సూపరిండెంట్ రాజకుమారితో గాంధీ ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు రోగులకు అందుతున్న వైద్య చికిత్సల గురించి చర్చించారు. ఇటీవల గాంధీ ఆసుపత్రిలో తాగునీటి సరఫరా సరిగా లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూపర్డెంట్ కు సూచించారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్వహణ లోపం లేకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిటీ స్కాన్, ఎమ్మారై యంత్రాలు



పనిచేసే విధంగా చూడాలని రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని సూపరిండెంట్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని స్పష్టం చేశారు.ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు గాంధీ ఆసుపత్రి వైద్య సిబ్బంది యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## పుణ్యగిరిడిగ్రీ కళాశాల వెనక నలుగురు యువకులు గంజాయి తాగుతూ పట్టుబడ్డారు.

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** కోట పోలీస్ వారికి వచ్చిన నమ్మకమైన సమాచారం మేరకు పుణ్యగిరి డిగ్రీ కళాశాల వెనుకకు వెళ్ళేసరికి 1)వెంకట సత్య నిఖిల్, 23 సంవత్సరాలు,. కోట గ్రామం, 2) గణేష్, 18 సంవత్సరాలు, . కోట గ్రామం, 3) పూర్ణ కుమార్, 20 సంవత్సరాలు, , కలిగొట్ల గ్రామం 4) కన్నయ్య, పండయ్య, 50 సంవత్సరాలు, అనంతగిరి మండలం అను నలుగురు వ్యక్తులు గంజాయి తాగుతూ పట్టుబడగా, ఎస్ కోట పోలీసు వారు సదరు నలుగురు వ్యక్తుల నుంచి 50 గ్రాముల గంజాయి వసపరచుకుని సదరు నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. పోలీస్ వార్నింగ్ గంజాయి సేవించిన, అమ్మిన, ట్రాన్స్ఫర్ చేసిన వ్యక్తులపై లోతైన దర్యాప్తు చేసి వారి యొక్క ఆర్థిక మూలాలు పైన కఠినమైన చర్యలు తీసుకుంటాము. ఇటువంటి ఇన్ఫర్మేషన్ ఏమున్నా పోలీస్ వారికి తెలియపరచి గంజాయి నివారణలో సహకరించవలసింది గా ప్రజలకు కోరడమైనది

## పి-4 బంగారు కుటుంబాలకు చేయూత

**13 కుటుంబాలకు 10.95 లక్షల చెక్కులు పంపిణీ...**



**బాపట్ల జూన్ 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పి-4 కింద బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ జె. వెంకట మురళి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్డిఏ దత్తత తీసుకున్న 13 బంగారు కుటుంబాలకు 10.95 లక్షలు మంజూరు చేసి చెక్కులు పంపిణీ చేశారు.వారికి జీవనోపాధి అవకాశాలకోసం మేకలు, కిరాణా దుకాణం, ఇంటి నిర్మాణం, వ్యాపారాలకు ఆర్థిక సహాయం అందించారు. బ్యాటరీ ట్రైసైకిల్‌ను ఒకరికి, వినికిడి యంత్రాలను ముగ్గురికి ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పి-4 విధానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమమని, జిల్లా వ్యాప్తంగా 62 వేల బంగారు కుటుంబాలకు సహాయం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, వెలుగు అధికారులు కె. రవికుమార్, జి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి గేదెల తుషార్రావ్..



**పాతపట్నం జూన్ 16 ప్రజా జ్యోతి న్యూస్** ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారిని సోమవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గేదెల తుషారావు, దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు.అమ్మవారికి విశేష పూజలు చేసిన అనంతరం అద్దాల మండపాన్ని వారు సందర్శించారు.అర్చకులు ఆశీర్వచానాలు అందించి అమ్మ వారి విశిష్టత గూర్చి వివరించారు. ఆలయ అర్చకులు ఆయనకు దుశ్శాలువాతో సత్కరించారు. ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్ర పటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాతపట్నం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి, ఆలయ గుమస్తా కోడి సుదర్శన్ రావు,ఆలయ అర్చకులు తోనంగి సతీష్,ఆలయ సిబ్బంది,ఎస్ఐ బైరిశెట్టి లావణ్య,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## కొత్తూరు మండల కేంద్రంలో రామాలయం ప్రాంగణంలో లోతుగడ్డ ఇందిర రామ్ ఆధ్వర్యంలో యువకులతో యోగా కార్యక్రమం..





**కొత్తూరు జూన్ 16, ప్రజా జ్యోతి న్యూస్** దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సోమవారం నాడు ఉదయం రామాలయం మఠం ప్రాంగణంలో లోతుగడ్డ ఇందిర రామ్ ఆధ్వర్యంలో దాదాపు వంద మంది యువకులతో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేదెల మన్మథ రావు పలు రకాల ఆసనాలు వివరిస్తూ వారందరిచే ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో లోతుగడ్డ ఇందిర రామ్ మాట్లాడుతూ యోగతో శరీరం మన అధీనంలో ఉంటుందని, తద్వారా ఎటువంటి అనారోగ్యం గురి కాకుండా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు మాట్లాడుతూ యువకులతో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల లోతుగెడ్డ ఇందిర రామ్,టీమ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి అక్కయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఉపయోగ పడే మంచి మంచి కార్యక్రమాలు చేయడంలో లోతుగెడ్డ కుటుంబ సభ్యులు ముందుంటారని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పున్నగిరి మాస్టారు,పడాల వెంకట క్రిష్ణ,లోతుగెడ్డ ఆనంద్,ఆంజనేయులు, జనార్ధన, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డైరెక్ట్‌గా ఓటీటీలోకి కీర్తి సురేశ్- సుహాస్ మూవీ




తెలుగులో ఫేమస్ పద్యాల్లో 'ఉప్పు కప్పురంబు.. నొక్క పోలికనుండు' ఒకటి. ఈ పద్యాన్నే టైటిల్‌గా పెట్టుకుని ఓ సినిమా వచ్చేస్తోంది. హీరోయిన్ కీర్తి సురేశ్- హీరో సుహాస్ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ ఉప్పు కప్పురంబు. ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలోనే రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్ తన ఓటీటీ ప్లాట్‌ఫామ్ కోసం రూపొందించిన ఒరిజినల్ మూవీ ఇది.

**ఓటీటీలో..**

ఐవి శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎల్లనార్ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధికా లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ కథ అందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. జూలై 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. చిట్టి జయపురం గ్రామవాసులు అందించే వినోదాల విందుకు సిద్ధంగా ఉండమని ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.



## ఎ ఏంటి.. రాజా సాబ్‌కి సీక్వెల్ కూడానా.. మారుతి ఇచ్చిన క్లారిటీతో ఫ్యాన్స్ షాక్

రెబల్ స్టార్ ప్రభాస్ అరడజను సినిమాల షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఆయన గత కొద్ది రోజులుగా నటిస్తున్న ది రాజా సాబ్ టీజర్ ఈ రోజు విడుదలైంది. ఈ టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్ కూడా మరింత జోష్ తీసుకొచ్చింది. ప్రభాస్ కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోగా, సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అన్నీ కూడా ప్రేక్షకులకి మంచి మజాని అందించాయి. టీజర్‌లో ప్రభాస్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించాయి. వీఎఫ్‌ఎక్స్, తమన్ బీజీఎం మాత్రం టాప్ నాచ్‌లో ఉంది. ఇక కెమెరా వర్క్ కూడా గ్రాండియర్‌గా ఉంది. టీజర్‌తో రాజా సాబ్ మూవీపై భారీ అంచనాలు పెరిగాయి. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్ గా ది రాజా సాబ్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమా ఎవరి ఊహలకు అందదని మారుతి అన్నారు. ఈ మూవీ రన్ టైం, సీక్వెల్‌పై ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సినిమాకు సంబంధించి చాలా కంటెంట్ తీసేసిన మారుతి ఫైనల్‌గా మూడు గంటల పాటు సినిమాని రెడీ చేస్తున్నట్టు చెప్పుకొచ్చాడు. తీయాల్సిన సీన్లు కొన్ని ఉన్నాయి. పాటలు బాలెన్స్. అవన్నీ కలిపితే మూడున్నర గంటలు గ్యారెంటీ. దాన్ని ఎంత ట్రిమ్ చేసినా మూడు గంటల లెక్క తేలుతుంది అని చెప్పుకొచ్చారు. ఇక ది రాజా సాబ్ మూవీకి సీక్వెల్ ఏమైనా ఉంటుందా?' అనే ప్రశ్నకి మారుతి స్పందించారు. పార్ట్ 2 కోసం బలవంతంగా స్టోరీని సాగదీసి రుద్దనని స్పష్టం చేశారు. 'మూవీ పూర్తయ్యాక చూద్దాం. పార్ట్ 2 కోసం బలవంతంగా కథ సాగదీసి రుద్దను. దానిపై ఫుల్ క్లారిటీ మాకు ఉంది. నటీనటులకు 8 గంటల వర్క్ అనేది సాధారణం. కానీ ఈ మూవీ కోసం మేము 18 గంటలు వర్క్ చేశాం. అందుకే టీజర్ సహా ఇంత మంచి అవుట్ పుట్ వచ్చింది.' అని చెప్పుకొచ్చారు. తమన్ అద్భుత మ్యూజిక్ అందిస్తున్నారు. అది సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. హీరో ఎంట్రీ సాంగ్, ముగ్గురు హీరోయిన్స్‌తో మరో సాంగ్ అన్నీ డార్లింగ్ ఫ్యాన్స్‌తో పాటు ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారని స్పష్టం చేశారు. ఓ అభిమానిగా నా హీరోను ఎలా చూపించాలనుకున్నానో అలానే చూపించా. ప్రభాస్ ప్రత్యేక కామెడీ టైమింగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో చూపించాలనుకున్నాం. హారర్ కామెడీ జానర్‌కు డిఫరెంట్‌గా ఈ స్టోరీ ఉంటుంది. ప్రభాస్‌కు నాపై ఉన్న నమ్మకంతో ఈ తరహా కథ చేశాను అని మారుతి చెప్పుకొచ్చారు.



## తండ్రి జేబులో నుండి డబ్బులు కొట్టేసిన అక్కినేని హీరో..

### మరి ఈయన కొడుకులు సంగతేంటి?

తెలుగు సినీ రంగానికి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రమశిక్షణతో వారిద్దరు తమ నటనా జీవితాన్ని సాగించారు. నేటితరం నటులకు వారు ఆదర్శం. తెలుగుభాషా పరిరక్షణకు అక్కినేని నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారు. తెలుగు చిత్రపరిశ్రమను మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి అక్కినేని ముఖ్య కారకుడు. ఏఎన్ఆర్ కేవలం 16 ఏళ్ల వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టి తనదైన శైలిలో ప్రేక్షకులని అలరించారు. తుదిశ్వాస వరకు కూడా సినిమాల్లో నటిస్తూ తన ప్రతిభను చాటారు. తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాగేశ్వరరావు , సినీ పరిశ్రమలో ఎన్నో అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లాంటి అత్యున్నత పురస్కారాలను అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నాగార్జున. విదేశాల్లో చదువు పూర్తి చేసుకున్న నాగ్ 'విక్రమ్' సినిమాతో హీరోగా సినీ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 'మన్మథుడు' అనే ట్యాగ్‌తో మహిళా అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వరుస విజయాలతో కింగ్ నాగ్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నాగార్జున, త్వరలోనే కుబేర అనే సినిమతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ గత రాత్రి హైదరాబాద్‌లో జరగగా, ఈ కార్యక్రమంలో నాగార్జున ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఈ ఈవెంట్‌లో యాంకర్ సుమతో నాగార్జున చిట్‌చాట్ లో భాగంగా ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "అక్కినేని నాగేశ్వరరావు గారి వాలెట్ నుంచి డబ్బులు దొంగతనం చేశారా?" అనే ప్రశ్నకు "అవును, చేశాను!" అని నవ్వుతూ సమాధానమిచ్చారు. డబ్బు సంపాదించాలంటే ఉండకూడని లక్షణాలు ఏంటని అడిగితే, "ఆశ, బద్ధకం" అని తెలియజేశారు. ప్రస్తుత తరం యువతకు ఇచ్చే సలహా ఏమిటన్న ప్రశ్నకు "ఫోన్ చూడటం తగ్గించండి" అని సమాధానం ఇచ్చారు. అయితే నాగ్ కామెంట్స్ పై నెటిజన్లు "మీరూ అందరి మాదిరిగానే తండ్రి పాకెట్‌లోంచి డబ్బులు తీసారా?" అంటూ ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. అయితే తన కొడుకులు చైతూ, అఖిల్‌లు మాత్రం తన మాదిరిగా డబ్బులు దొంగతనం చేయలేదని స్పష్టం చేశారు. అందుకు కారణం తాను పర్స్ వాడకపోయేవాడినని చెప్పుకొచ్చారు.

## ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com